# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ మంగళవారం, 25 - మార్చి - 2025 సంపుటి : 16 సంచిక : 230 పేజీలు 08 వెల : 6/-


# నెలాఖరులోగా ఖాతాల్లో రైతు భరోసా

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రైతులను ఆదుకోండి : జీరో అవర్‌లో ఎమ్మెల్యేల విజ్ఞప్తి..
- రైతులకు పరిహారం అందజేస్తాం : మంత్రి తుమ్మల

ఈనెల నెలాఖరులోగా రైతు భరోసాను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. రైతులను మోసం దగా చేసిన టిఆర్ఎస్ పార్టీ సభ్యులకు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు సోమవారం శాసనసభలో పద్దులపై చర్చ సందర్భంగా మంత్రి జోక్యం చేసుకొని మాట్లాడారు. తమ తమ నియోజకవర్గాల్లో వడగండ్ల వాన పంటలను ఊడ్చేసిందనీ, చేతికందే దశలో పంట రాళ్లపాలు కావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఎమ్మెల్యేలు ఆందోళన వ్యక్తం చేశారు. స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. నష్టాన్ని అంచనా వేసేందుకు అధికారులకు ఆదేశాలిచ్చినట్టు తెలిపారు. అది పూర్తికాగానే పరిహారాన్ని అందజేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించినట్టు వివరించారు. సోమవారం శాసనసభ జీరో అవర్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులు తమ తమ నియోజకవర్గాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని మాడ్గులలో వడగండ్ల వానకు నాలుగువేల ఎకరాల్లో పంట దెబ్బతిన్నదని వివరించారు. కరెంట్ స్తంభాలు కూలిపోయి ఆయా గ్రామాల్లో కరెంట్ లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేయాలని కోరారు. తలకొండపల్లి, పండగొని చెరువు కట్ట తెగిపోయాయనీ, వెంటనే మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేశారు. దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసుధన్‌రెడ్డి కూడా పంట నష్టపోయి రైతులను ఆదుకోవాలని కోరారు. బీజేపీ పక్ష నేత ఏలేటి మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ నిర్మల్‌లో ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా పోరాడి విజయం సాధించిన రైతులపై పెట్టిన కేసులు ఎత్తేయాలని డిమాండ్ చేశారు. రైతులు కోర్టుల చుట్టూ తిరగలేక పోతున్నారని తెలిపారు. నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు భూపతిరెడ్డి మాట్లాడుతూ పసుపు పంట కు మద్దతు ధర కోసం, ఎర్రజొన్న కొనుగోలు కోసంఇంకెన్నాళ్లు ఈ పిల్ల తోవలు గిరిజన ఎమ్మెల్యే ఆవేదన తమ నియోజకవర్గాల్లోని తండాలకు పిల్లతోవలు ఇంకెన్నాళ్లంటూ గిరిజన ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, తెల్లం వెంకట్రావు, మురళీనాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని తండాలకు బైక్‌లు, ఆటోలు కూడా పోవని తెలిపారు. అత్యవసర సమయాల్లో ఆస్పత్రికి చేరుకోవాలంటే నరకం కనిపిస్తోందని వాపోయారు. వాగులపై బ్రిడ్జిలు లేకపోవడంతో వానాకాలంలో గిరిజనులు కష్టాలు పడాల్సి వస్తుందన్నారు. బోథ్ కేంద్రంలో డిగ్రీ కళాశాలలకు అనుమతి ఇవ్వాలని కోరారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ ఏర్పాటు చేయాలన్నారు. వెంకటాపూర్, చర్లకు రహదారికి అనుమతి ఇవ్వాలని కోరారు. రైతులు ఉద్యమించారని తెలిపారు. వారిపై పెట్టిన కేసులను ఎత్తేయాలని కోరారు. కామారెడ్డి



శాసనసభ్యులు వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ చాలాకాలంగా ఉద్యోగులకు, పోలీసు సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. షాద్‌నగర్ శాసనసభ్యులు వీరపల్లి శంకర్ మాట్లాడుతూ చటాన్‌పల్లి ఆర్‌వోబీని పూర్తి చేయాలన్నారు. తన నియోజకవర్గంలో ఎమ్ఎన్‌సీ కంపెనీల్లో స్థానికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. జేపీ దర్గాకు అభివృద్ధి నిధులు విడుదల చేయాలని కోరారు.

మిగతా 8లో..

## భూభారతి అమల్లోకి వచ్చాక రిజిస్ట్రేషన్ చార్జీలు పెంపు

**ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించే ఆలోచన లేదు : మంత్రి పొంగులేటి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్రంలో భూభారతి చట్టం అమల్లోకి వచ్చాక రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచుతామని సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన స్పందన ఉందనీ, గడువు పొడిగించే ఆలోచన ఇప్పటికైతే లేదని చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీలో ఆయన మీడియా ప్రతినిధులతో చిట్‌చా ట్ నిర్వహించారు. ఎల్ఆర్ఎస్ కోసం డబ్బులు చెల్లించిన ప్రతి ఒక్కరికీ తగిన పరిశీలన అనంతరం ప్రొసీడింగ్స్ ఇస్తామన్నారు. గతంలో పది శాతం రిజిస్ట్రేషన్ అయిన లేఅవుట్లలో మిగిలిన 90 శాతం ప్లాట్లకు కూడా ఇప్పుడు ఎల్ఆర్ఎస్ చేసుకోవచ్చని సూచించారు. ఎల్ఆర్ఎస్ చేయకుంటే కొందరు సబ్ రిజిస్ట్రార్లు ఇష్టానుసారం చేసి సస్పెండ్ అవుతున్నారని అన్నారు. దానిని దృష్టిలో ఉంచుకుని ఎల్ఆర్ఎస్ తెచ్చామన్నారు. భూభారతి చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చార్జీలు

మిగతా 8లో..

## హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎంఎల్‌సి షెడ్యూల్ విడుదల

**ఈ నెల 28న నోటిఫికేషన్.. ఏప్రిల్ 23న పోలింగ్.. 25న ఓట్ల లెక్కింపు.. మే 1తో ముగియనున్న ఎంఎల్‌సి ప్రభాకర్ పదవీకాలం**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబా ద్ స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నిక షె డ్యూలు విడుదలైంది. ఈనెల 28న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆ రోజు నుంచి ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఏప్రిల్ 7న నామినేషన్ల పరిశీలన, 9 వరకు ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. ఏప్రిల్ 23న పోలింగ్, 25న ఓట్ల లెక్కింపు ఉంటుందని ఎన్నికల కమిషన్ షెడ్యూలు ప్రకటించింది. ఏప్రిల్ 29 నాటికి ఎన్నికల ప్రక్రియ ముగియనుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎం.ఎస్.ప్రభాకర్ పదవీ కాలం మే 1వ తేదీన ముగియనుండటంతో ఎన్నికకు ఇసి షెడ్యూలు విడుదల చేసింది. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికల్లో హైదరాబాద్ జిల్లా పరిధిలోని స్థానిక సంస్థల సభ్యులంతా కలిసి ఎంఎల్‌సిని ఎన్నుకుంటారు. హైదరాబాద్ జిల్లాలో మొత్తం 84 మంది కార్పోరేటర్లు ఉండగా, అందులో నాలుగు స్థానాలు ఖాళీగా ఉన్నాయి.

## అశుతోష్ విధ్వంసం..ఢిల్లీ అద్భుత గెలుపు

నరాలు తెగే ఉత్కంఠత మధ్య సాగిన మ్యాచ్‌లో ఆతిథ్య ఢిల్లీ క్యాపిటల్స్ ఒక వికెట్ తేడాతో లక్నో సూపర్ జెయింట్స్‌పై చిరస్మరణీయ విజయం సాధించింది. సోమవారం విశాఖ వేదికగా సాగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 209 పరుగుల భారీ స్కోరును సాధించింది. ఓపెనర్ మిచెల్ మార్ష్ 36 బంతుల్లోనే ఆరు ఫోర్లు, మరో 6 సిక్సర్లతో 72 పరుగులు చేశాడు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ 19.3 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. అశుతోష్ శర్మ చిరస్మరణీయ బ్యాటింగ్‌తో ఢిల్లీకి సంచలన విజయం సాధించి పెట్టాడు. విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన అశుతోష్ 31 బంతుల్లోనే ఐదు సిక్సర్లు, 5 ఫోర్లతో 66 పరుగులు చేసి నాటౌట్‌గా జట్టు విజయంలో తమవంతు పాత్ర పోషించారు.

## పార్లమెంటు సభ్యుల జీతభత్యాల పెంపు

న్యూఢిల్లీ

పార్లమెంటు సభ్యుల(ఎంపీల) జీతభత్యాలను కేంద్రం పెంచింది. 2023 ఏప్రిల్ 1 ద్రవ్యోల్బణ సూచీ ఆధారంగా ఎంపీల జీతాన్ని 24 శాతం పెంచుతూ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం ప్రకటన జారీ చేసింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ మేరకు ప్రకటనను విడుదలచేసింది. దీంతో ఒక్కో ఎంపీ వేతనం నెలకు రూ. లక్ష నుంచి రూ. 1.24 లక్షలకు పెరుగనున్నది. ఇక రోజువారీ భత్యాన్ని రూ. 2000 నుంచి రూ. 2500కు పెంచినట్లు నోటిఫికేషన్ పేర్కొంది. కాగా ఎంపీలకు ప్రస్తుతం నెలకు ఇస్తున్న రూ.25వేల పింఛనును రూ.31వేలకు పెంచుతున్నట్లు కూడా వెల్లడించింది. 1961 ఆదాయపు పన్ను చట్టంలో పేర్కొన్న వ్యయ ద్రవ్యోల్బణ సూచిక ఆధారంగా పార్లమెంటు సభ్యుల జీతభత్యాలు, పింఛను చట్టం కింద మంజూరు చేయబడిన అధికారాలను ఉపయోగించి ఈ జీతభత్యాల పెంపు ప్రకటన చేశారు.

## అంగన్‌వాడీలకు వేతనాలు పెంచుతాం

**పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



అంగన్‌వాడీలకు వేతనాలు పెంచుతామని మంత్రి సీతక్క హామీనిచ్చారు. అంగన్‌వాడీ సెంటర్లను అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. 57 రకాల ఆటవస్తువులను ఇచ్చి నర్సరీ స్కూళ్లుగా మార్చామన్నారు. ఖాళీగా ఉన్న14 వేల అంగన్‌వాడీ పోస్టులను త్వరలోనే జిల్లాలవారీగా భర్తీ చేస్తామన్నారు. కలెక్టర్లు నోటిఫికేషన్లు ఇస్తారన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్ కింద అంగన్‌వాడీ సెంటర్లు కట్టించే ప్రయత్నం చేస్తామన్నారు. మహిళల కోసం కాల్‌సెంటర్ సమర్థవంతంగా పనిచేస్తున్నదన్నారు. మహిళలు నేడు ఉపాధి కల్పిస్తున్నారన్నారు. 20 రకాల వ్యాపారాలు గుర్తించామనీ, ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. 21 వేల కోట్లకుపైగా వడ్డీలేని రుణాలిస్తున్నామన్నారు. ప్రమాదబీమాను మహిళా సంఘాల సభ్యులకు వర్తింపజేస్తున్నామని తెలిపారు. ఎమ్ఎస్ఎమ్ఈలను స్థాపన చేశామనీ, శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్‌ను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. 110 కోట్లతో మహిళా శక్తి భవనాలు నిర్మిస్తున్నామనీ, ఇప్పటి నుంచి వారు మీటింగ్‌లు పెట్టుకునేందుకు, వ్యాపారాలు చేసుకునేందుకు ఉపయోగపడతాయని ఆకాంక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలోల బడి బాధ్యతలను మహిళలకు అప్పగించామని తెలిపారు. అన్ని విషయాలకు సమాధానాలు ఇచ్చానని భావిస్తున్నానన్నారు. మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. పింఛన్ల కోసం రూ.14 వేల కేటాయిస్తే పెంచిన పింఛన్లు ఇవ్వడం ఎలా సాధ్యమని

మిగతా 8లో..

## ఎన్ఈపీని వెనక్కి తీసుకోవాలి

**విద్య కాషాయీకీరణ ఆపాలి**

**యునైటెడ్ స్టూడెంట్ పార్లమెంట్ మార్చ్**

**యూనివర్సిటీల్లో వీసీలను బీజేపీ నేరుగా నియంత్రిస్తుంది : రాహుల్ గాంధీ**




న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ సర్కారు తీసుకొచ్చిన వివాదాస్పద జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ), విద్యను నిరంతరం కాషాయీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ వేలాది మంది విద్యార్థులు కందం తొక్కారు. కేంద్ర ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం నాడిక్కడ జంతర్ మంతర్ వద్ద ఇండియా బ్లాక్ విద్యార్థి సంఘాలు యునైటెడ్ స్టూడెంట్ పార్లమెంట్ మార్చ్‌ను నిర్వహించాయి. ఈ సందర్భంగా విద్యార్థులు, పోలీసుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. విద్యార్థులు బారికేడ్ పైకి ఎక్కి నిరసన తెలిపారు. ఎఈపీ, యూజీసీ ముసాయిదా, ప్రశ్నాపత్రాల లీక్ కుంభకోణం, వెనుకబడిన తరగతుల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, విశ్వవిద్యాలయ సంఘాల ఎన్నికలు, నిరుద్యోగ సమస్య వంటి వివిధ అంశాలపై ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ, ఎంఎస్ఎఫ్ సహా దాదాపు ఏడు విద్యార్థి సంఘాలు ఆందోళనలో పాల్గొన్నాయి. విద్య రంగంలో ప్రయివేటీకరణ-మతతత్వ బంధానికి వ్యతిరేకంగా నినదించారు. దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యార్థులు ఈ మార్చ్‌లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాఠ్యాంశాల్లో పెరుగుతున్న ఆర్ఎస్ఎస్ సైద్ధాంతిక చొరబాటు, విద్య వాణిజ్యకరణ, విద్య నుంచి అణగారిన వర్గాలను బహిష్కరించడం, జాదవ్‌పూర్, జామియా, పాండిచ్చేరి, హెచ్‌సీయూ నుంచి జేఎన్‌యూ వరకు క్యాంపస్ ప్రజాస్వామ్యం లేకపోవడం వంటి వాటికి వ్యతిరేకంగా విద్యార్థులు తమ గళాలను వినిపించారు. ప్రజాస్వామ్య, సమ్మిళిత విద్యపై ఈ దాడులను సవాలు చేయాలనే విద్యార్థి ఉద్యమం ధృఢ సంకల్పాన్ని ఈ మార్చ్ నొక్కి చెప్పింది. సీపీఐ(ఎం) ఎంపీలు అమ్రారామ్, వి.శివదాసన్, సీపీఐ ఎంపీ సంతోశ్ కుమార్, సీపీఐఎంఎల్ ఎంపీ సుదామ ప్రసాద్, సీపీఐ(ఎం) మాజీ ఎంపీ నీలోత్పల్ బసు తదితరులు కూడా మాట్లాడి విద్యార్థులు ఉద్యమానికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు వారికి వినతి పత్రాలు సమర్పించారు

## రేవంత్ రెడ్డి ఫ్లయిట్ మోడ్ ముఖ్యమంత్రి..



**ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రేవంత్ రెడ్డి ఫ్లయిట్ మోడ్ సీఎం అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. గత 15 నెలల్లో 40 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణకు సాధించుకొచ్చింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పాలన హైదరాబాద్ కేంద్రంగా నడుస్తోందా లేదా ఢిల్లీ కేంద్రంగా నడుస్తోందా అని నిలదీశారు. ఈ ముఖ్యమంత్రి ఏం చేయాలన్నా, ఏ నిర్ణయం తీసుకోవాలన్న ఢిల్లీకి వెళ్లి పర్మిషన్ తీసుకోవాలన్నారు. రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా బాన్సువాడలోని జామా మసీద్‌లో ఏర్పాటు చేసిన దావత్ -ఏ- ఇఫ్తార్ లో

మిగతా 8లో..

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## పోగొట్టుకున్న 4 మొబైల్ ఫోన్‌లు బాధితులకు అందజేత



**పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

పోగొట్టుకున్న నాలుగు మొబైల్ ఫోన్ లను సిఈఐఆర్ పోర్టల్ తో గుర్తించి, సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్ లో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ మాట్లాడుతూ, గత ఆరు నెలల క్రితం నుండి వివిధ సందర్భాలలో పలువురు బాధితులు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకోగా, బాధితులు సీఈఐఆర్ పోర్టల్ ఫిర్యాదు నమోదు చేయగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న నాలుగు మొబైల్ ఫోన్ లను వెతికి, పట్టుకొని, బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. ఎవరైనా వారి మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న, దొంగతనానికి గురైనా 24 గంటల లోపు ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేసుకోగలరని, దీంతో మొబైల్ ఫోన్ తిరిగి పొందే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటివరకు పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు 150 పోయిన మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోయిన మొబైల్ ఫోన్లను వెతికి పట్టడంలో ముఖ్య పాత్ర పోషించిన పట్టణ పోలీస్ స్టేషన్ టెక్ టీం కానిస్టేబుల్ శ్రీనివాస్ ను ఎస్ఐ అభినందించారు. ఈ సందర్భంగా బాధితులు పట్టణ ఎస్ఐ కి, పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు పటిష్టమైన చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల ఆర్డిఓ శ్రీనివాస్ రావు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రపంచ జాతీయ క్షయ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ర్యాలీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం అవును మనం టిబిని అంతం చేద్దాం అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, క్షయ వ్యాధికి కారణమయ్యే మైక్రో బ్యాక్టీరియా ట్యుబర్క్యులోసిస్ను ఈ రోజున కనుగొనడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 5



ట్రీట్మెంట్ యూనిట్లను మంచిర్యాల, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, మందమర్రి, చెన్నూరు లలో ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఇప్పటి వరకు 1 వేయి 278 కేసులను గుర్తించి 871 మందికి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, క్షయ వ్యాధిగ్రస్తులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నెల 1000 రూపాయల చొప్పున పౌష్టికాహారం కోసం నిక్షయ్ పోషణ్ యోజన క్రింద ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, ఇప్పటి వరకు జిల్లాలో 671 మందికి సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ పథకంలో భాగంగా జిల్లాలోని 7 టిబి ముక్త్ గ్రామ పంచా యతీలను నిర్ణయించడం జరిగిందని,ఇందులో చెన్నూరు మండలం పొక్కూర్, కాసిపేట మండలం పల్లం గూడ, వేమనపల్లి మండలం సుంపుటం, జైపూర్ మండలం నర్వ, హాజీపూర్ మండలం పడ్తనపల్లి, భీమిని మండలం వీగాం, జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 10 మంది టిబి వ్యాధిగ్రస్తులకు హిందూ సేవక్ సమాజ్ మంచిర్యాల,పెన్నిధి వాలంటరీ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో పౌష్టికాహార కిట్లను అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని, వ్యాధిగ్రస్తులను గుర్తించాలని, తరువాత సకాలంలో మందులు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం క్షయవ్యాధి నిర్మూలనపై అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. క్షయ వ్యాధి నివారణలో ఉత్తమ సేవలు అందించిన 22 మంది వైద్యులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులకు అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ లు భీష్మ, శ్రీధర్, ప్రోగ్రామ్ అధికారి సుధాకర్ నాయక్, ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ అనిత, డాక్టర్ సీతా రామరాజు, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ కోటేశ్వర్రావు, డాక్టర్ అనిల్, డాక్టర్ హరిశ్ చంద్రారెడ్డి, టిబి సమన్వయకర్త సురేందర్,డిపిఓ ప్రశాంతి,మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి వార్షిక పరీక్షలు సజావుగా నిర్వహించాలి



**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల ఆక్స్ ఫర్డ్, సింగరేణి ఉన్నత పాఠశాలలు, తీగల్ పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 10వ తరగతి పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. త్రాగునీరు, విద్యుత్ సరఫరా, ఆర్టిసి బస్సులు, ప్రశ్నా, జవాబు పత్రాల రవాణా, బందోబస్తు, పారిశుద్ధ్యం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. అత్యవసర వైద్య సేవల నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పరీక్షల నిర్వహణ కొరకు 49 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 3వ రోజు ఆంగ్ల పరీక్షకు 9 వేల 177 మంది హాజరు కావలసి ఉండగా 9 వేల 156 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారని, గతంలో అనుత్తీర్ణులైన వారు 31 మంది హాజరు కావలసి ఉండగా, 24 మంది హాజరయ్యారని, మొత్తంగా 99.70 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని తెలిపారు. జిల్లా విద్యాధికారి 7 పరీక్షా కేంద్రాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 19 పరీక్షా కేంద్రాలను సందర్శించడం జరిగిందని తెలిపారు.

## వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు వహించాలి



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

వేసవికాలం సింగరేణి ఉద్యోగులు, ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు వహించాలని సింగరేణి వైద్యాధికారి డాక్టర్ లోకనాథ్ రెడ్డి సూచించారు. సోమవారం సింగరేణి ఏరియాలోని కేకే ఓసిపి పై ఉద్యోగులకు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగులు ఎండలో ఎక్కువసేపు తిరగవద్దని సూచించారు. నీరు ఎక్కువగా తీసుకోవాలని, శరీరంలో నీటి శాతం తగ్గకుండా జాగ్రత్త వహిస్తూ, నిమ్మరసం, పండ్ల రసాలు సేవించాలన్నారు. ఆహారపు అలవాట్లు మార్పులు చేసుకోవాలని, ఎండలో వెళ్ళేటప్పుడు తలకు టోపీ, లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. వేపుడు పదార్థాలు తినవద్దని, మద్యపానం, మాంసం తగ్గించాలన్నారు. ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులు, బిపి ఉన్నవారు తగ్గు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి ఎం రవీందర్ కేకే ఓసిపి మేనేజర్ రామరాజు, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఓసిపి అసిస్టెంట్ పిట్ కార్యదర్శి రాజేష్ కుమార్ యాదవ్, ఓసిపి సంక్షేమ అధికారి సందీప్, అధికారులు, కేకే ఓసిపి ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను తత్వమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 82 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి





**రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

పోలీస్ సిబ్బంది తమ విధుల్లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని మావోయిస్టు ప్రభావిత కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్ లను, కన్నెపల్లి పోలీస్ స్టేషన్లను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాలు, సరిహద్దు ప్రాంతాల వివరాలు,గతంలో జరిగిన సంఘటన వివరాలు, ప్రాంతం,గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో,మావోయిస్టులకు సంబంధించి వారి కదలికలు. ఈ ప్రాంతంలో ఏ విధంగా ఉన్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మావోయిస్టులకు సంబంధించిన వారి కదలికల గురించి అధికారులను, సీనియర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందిని అడిగి, ఫిర్యాదుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి, వారి సమస్యలను తెలుసుకొని, వారికి భరోసా, నమ్మకం కల్పించాలని, చట్ట పరిధిలో సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడి వారి వివరాలు, చేస్తున్న విధులు, ఏదైనా సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న కన్నెపల్లి పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించి, పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఎస్ఐబి ఇన్స్పెక్టర్ కరుణాకర్, చెన్నూరు రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్, కన్నెపల్లి ఎస్ఐ గంగారం లు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం ఊరు రామకృష్ణాపూర్ కు చెందిన మెంగని శ్రీనివాస్ మందమర్రి శివారులో తనకు గల భూమిని కొందరు అక్రమంగా తనకు తెలియకుండా పట్టా చేయించుకున్నారని, ఈ విషయమై న్యాయస్థానంలో కేసు కొనసాగుతున్నందున ఇట్టి భూమిపై ఎలాంటి లావాదేవీలు, పట్టా మార్పులు జరగకుండా బ్లాక్ చేయగలరని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కత్తెరమల్ల లింగమూర్తి తన తాతల నుండి వస్తున్న పట్టా భూమిలో కొంత భాగాన్ని అమ్ముకుందామంటే రిజిస్ట్రేషన్ అవ్వడం లేదని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నెన్నెల మండల కేంద్రానికి చెందిన నాగపురి శంకర్ తనకు గల భూమి ధరణి ద్వారా ప్రాణహిత చేవెళ్ల పథకంలో భాగంగా తప్పిదంగా నోటిఫై చేశారని, తాను ఎలాంటి అవార్డు అమౌంటు, ఇతర లాభం పొందలేదని, ఇట్టి భూమిని సవరించి పహాణి మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమిని మండలం చిన్నగుడిపేట గ్రామానికి చెందిన పెసరి మల్లేష్ కుటుంబంలో పంపకాలు జరుగగా తనకు వచ్చిన వాటా భూమి వివరాలు తన పేరిట ఆన్లైన్లో నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నెపల్లి మండలం సాలిగాం గ్రామానికి చెందిన నల్లగొండ వెంకటి తన భూమి పాల్వాయి ప్రాజెక్టు సాలిగాం ఎర్రవాగు లింకు కాలువలో కోల్పోయానని, ఇట్టి భూమికి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం చిన్నతిమ్మాపూర్ గ్రామానికి చెందిన పగిడి కవిత తాను గతంలో అంగన్వాడీ స్కూల్ టీచర్ , ఆయాగా పని చేయడంతో పాటు ప్రభుత్వం చేపట్టిన సర్వే ప్రక్రియలో రిపోర్టులు రాశానని, తనకు ఉపాధి కల్పించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తెలంగాణ దివ్యాంగుల ఐక్యవేదిక ప్రతినిధి నగురారపు



సుమన్ తన దరఖాస్తులో ప్రభుత్వం తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను ప్రతి దివ్యాంగుడికి కేటాయించాలని, 40 శాతం వైకల్యం కలిగిన దివ్యాంగులకు అంత్యోదయ రేషన్ కార్డు జారీ చేయాలని, రాజీవ్ యువ వికాసం పథకంలో దివ్యాంగులు దరఖాస్తు చేసుకునేలా అవకాశం కల్పించాలని, ఇచ్చిన హామీ మేరకు పింఛన్ పెంచాలని, సదరం శిబిరాలలో స్లాట్లను 100కు పెంచాలని కోరారు. భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ప్రతినిధి మాధవరపు వెంకటరమణరావు జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన మొక్కజొన్న, వరి రైతులకు నష్టపరిహారం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన దాసరి సృజన తనకు లక్కీడ్రాలో రెండు పడక గదుల ఇల్లు వచ్చిందని, సంవత్సరాలుగా కిరాయి ఉంటున్న తమకు ఇల్లు ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూవివాదాల పరిష్కారానికై ప్రజావాణిన్ని సద్వినియోగం చేసుకోండి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం భూ తగాదాలపై మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఆర్జీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల తహశీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం భూ వివాదాలకు సంబంధించిన దరఖాస్తులను అర్జిదారుల నుండి స్వీకరించగా, హద్దుల వివాదాన్ని పరిష్కరించాలని కోరుతూ అర్జీ దాఖలు అయ్యిందని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న భూ వివాదాలను పరిష్కరించేందుకు మండలం లోనీ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్, ఎస్హెచ్ఓ లు ప్రతి సోమవారం భూ వివాదాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి, వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం భూ వివాదాల పరిష్కారాలకు ప్రజావాణి



కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని రైతులు, పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్ లు పాల్గొన్నారు.



since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

మంగళవారం,
25-03-2025




## అక్రమంగా నిల్వ చేసిన నకిలీ విడి పత్తి విత్తనాలు పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జిల్లాకు చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా నిలువ చేసిన ప్రభుత్వ అనుమతి లేని నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడం జరిగిందని మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొందరు వ్యక్తులు ప్రభుత్వ అనుమతి లేని నకిలీ విడి పత్తి విత్తనాలు నిలువ చేశారనే సమాచారం మేరకు కాసీపేట మండల వ్యవసాయ శాఖ అధికారి చల్లా ప్రభాకర్, పోలీస్ సిబ్బంది మందమర్రి సర్కిల్ దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాపూర్ గ్రామంలోని గుడిమల్ల చంద్రయ్య ఇంట్లో తనిఖీలు నిర్వహించగా, 50 కిలోల ప్రభుత్వం నిషేధించిన నకిలీ విడి పత్తి విత్తనాలు కలవని తెలిపారు. గుడిమల్ల చంద్రయ్య ను విచారించగా తాండూరు మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కూనారపు బాలకృష్ణ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని దురాలోచనతో మార్చి 11, 2025న పట్టణంలోని శ్రీపతి నగర్ కు చెందిన మహమ్మద్ సాహెబ్ జానీ, ముల్కల సుధీర్, మొదటి జోన్ కి చెందిన



గోవిందుల శంకర్ లతో కలిసి నిర్మల్ జిల్లాకు చెందిన వ్యక్తి వద్ద 50 కిలోల పత్తి విత్తనాలను 2000 రూపాయలకు కిలో చొప్పున కొనుగోలు చేశామని తెలిపారన్నారు. ఆ విత్తనాలను గుడిమల్ల చంద్రయ్య, బాలకృష్ణ, గోవింద శంకర్ లు ఆటో నెంబర్ 19 టీ 1712 లో చంద్రయ్య ఇంటికి తీసుకువచ్చి, వాటిని 2500 రూపాయలకు కిలో చొప్పున తెలిసిన రైతులకు అమ్ముదామని నిర్ణయించుకున్నారని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాల ధర కిలోకి సుమారు 2500 చొప్పున వాటి విలువ సుమారు 1,25, 000 రూపాయిలు ఉంటాయన్నారు. ఈ మేరకు వ్యవసాయ అధికారి చల్ల ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పైన తెలిపిన 6గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలు వాడటం వల్ల భూమి సారవంతం కోల్పోయి, రానున్న రోజుల్లో పంట దిగుబడి తగ్గుతుందని, పర్యావరణం పై సైతం ప్రభావం అవకాశం ఉంటుందన్నారు. గ్లైపోసిట్ పత్తి విత్తనాలు వాడటం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధుల సైతం వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపీఎస్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ఆదేశాల మేరకు ప్రజలు ఎవరైనా నకిలీ పత్తి విత్తనాలు అమ్మిన, కొన్న, సరఫరా చేసిన, నిల్వ ఉంచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నకిలీ పత్తి విత్తనాల సమాచార ఎవరికైనా తెలిసిన వెంటనే దగ్గర్లోని పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిందిగా సూచించారు. ఈ మేరకు ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవపూర్ ఎస్ఐ ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముందు గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్. రమేష్, జిల్లా నాయకులు బి. మురళి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,750 గ్రామ పంచాయతీలో 60వేల మందికి పైగా పంచాయతీ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని, వారికి గత ఆరు నెలలుగా జీతాలు రాకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీ కార్మికులకు ప్రతి నెల 5వ తారీఖు లోపు జీతాలు ఇస్తామని హామీ ఇచ్చి 18 నెలలు గడుస్తున్న ఇంతవరకు కార్మికులకు జీతాలు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. గత పోరాటాల ఫలితంగా జనవరి నెల నుంచి కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 5వ తారీఖున జీతాలను వారి ఖాతాలో వేస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలలు గడుస్తున్నా ఇంతవరకు హామీని అమలు చేయకపోవడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా నాయకులు సత్యమ్మ, అరవింద్, రాజేశ్వర్, పంచాయతీ కార్మికులు మహేష్, రాము, చింటూ, సురేష్, బాలు, నరేష్, గంగాధర్, భోజన్న, నరేష్, శ్రీకాంత్, రమేష్, లింగం, రాజేశ్వర్, భోజన్న, సాయిలు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

### బెల్లంపల్లి కల్వరి చర్చి నిర్వాహకులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి సోమగూడెం రోడ్లో గల కల్వరి మినిస్ట్రీస్ చర్చిలో బుధవారం షారోన్-ప్రవీణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మెగా రక్తదాన శిబిరానికి విజయవంతం చేయాలని చర్చి నిర్వాహకులు సోమవారం ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ లు హాజరై, రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారని,గౌరవ అతిథులుగా బెల్లంపల్లి ఆర్డీవో పి హరికృష్ణ, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, బెల్లంపల్లి, కాసీపేట మండలాల మండల తహశీల్దారులు హాజరవుతున్నారని తెలిపారు. స్వచ్ఛందంగా రక్త దాతలు మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## కాయకల్ప అవార్డు కోసం ఆస్పత్రి పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



కాయకల్ప అవార్డు కోసం బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని వైద్య బృందం పరిశీలించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత ,రోగులకు అందుతున్న వైద్య సేవలు ఇలాంటి అంశాలపై వివరాలు సేకరించారు. సేకరించిన వివరాల ఆధారంగా పాయింట్లు నమోదు చేస్తారు. ఈ మేరకు కాయకల్ప అవార్డు కోసం సిఫార్సు చేస్తారు. ఆసుపత్రిని పరిశీలించిన వారిలో మెదక్ జిల్లా నర్సాపూర్ ఆర్ ఎం ఓ రాజేష్ ,డాక్టర్ సౌమ్య,రమా, సుష్మ ,ప్రశాంత్ బృందం పరిశీలించింది. డిసి హెచ్ ఎస్ శ్రీనివాస్ ,వైద్యులు రాహుల్ ,రహీం ,సోఫీలు ఉన్నారు.

## ఒకరికి ఆరు రోజులు జైలు శిక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

అజాగ్రత్తగా వాహనం నడిపి ముందు వెళ్తున్న వాహనాన్ని ఢీ కొట్టిన ఘటనలో ఒకరికి ఆరు రోజులు జైలు శిక్షను బోధన్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి విధించారు. బోధన్ పట్టణంలోని రవి గార్డెన్ వద్ద షేక్ ముగ్ధుమ్ అతివేగంగా అజాగ్రత్తగా కారు నడుపుకుంటూ వెళ్లి ముందు వెళుతున్న స్కూటీని ఢీ కొట్టాడు. స్కూటీపై వెళుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరపరచగా న్యాయమూర్తి డ్రైవర్ కు ఆరు రోజులు జైలు శిక్ష,వేయి రూపాయల జరిమాన విధించినట్లు పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు.

## విద్యుత్ క్రీడల చెస్ పోటీలో సునీతకు తృతీయ స్థానం

### అభినందించి సన్మానించిన విద్యుత్ శాఖ అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కీడా పోటీలలో నిజామాబాద్ జిల్లాకు చెందిన కే. సునీత చెస్ పోటీలలో తృతీయ స్థానం సాధించింది. ఈనెల 15 నుంచి 18 వరకు విద్యుత్ శాఖ మహిళల క్రీడా సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యుత్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న కే. సునీత తనదైన శైలిలో అద్భుత ప్రతిభను ప్రదర్శించి తృతీయ స్థానాన్ని గెలుచుకుంది. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వర్ని చౌరస్తాలో గల విద్యుత్ ప్రగతి భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆర్. రవీందర్ చేతులమీదుగా సునీతను శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ ఏ. రమేష్, ఏ డి ఈ జి. సుహాసిని, జే ఏ ఓ సునీత, ఏ ఈ అర్పిత, పి ఓ పోశెట్టి, ఏ. గోపి ఉన్నారు.

## ధాన్యం రాకను బట్టి కొనుగోలు కేంద్రాల పెంపు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ధాన్యం కొనుగోళ్లలో నల్లగొండ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచుతామని, ధాన్యం రాకను బట్టి కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచుతామని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాలభావి వద్ద పానగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ రబీలో జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, అవసరమైతే ధాన్యం రాకను బట్టి కేంద్రాలు పెంచుతామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలూ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యానికి ప్రోత్సాహం ఇవ్వడంలో భాగంగా 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, ఉగాది నుంచి హుజూర్‌నగర్‌లో రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని తెలిపారు.

## ఎన్నికలలో విధులు నిర్వర్తించిన ఉద్యోగులకు గౌరవ వేతనం ఇప్పించండి

### టీజీవో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అలుక కిషన్, అమృత్ కుమార్

### ఉద్యోగుల సమస్యలపై కలెక్టర్ కు టీ.జి.ఓ.సంఘం వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



టీ.జి.ఓ. సంఘం ఆధ్వర్యంలో వివిధ ఎన్నికలలో విధులు నిర్వర్తించిన ఉద్యోగులకు, అధికారులకు ఒక నెల గౌరవ వేతనాన్ని వెంటనే ఇప్పించాలని టీ.జి.ఓ. సంఘం అధ్యక్ష కార్యదర్శులు అలుక కిషన్, అమృత్ కుమార్ ఆధ్వర్యంలో నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అందజేసిన వినతి పత్రానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారాన్నారు. వెంటనే సెక్షన్ ఆఫీసర్‌తో ఈ విషయాన్ని సమీక్షించి ఆలస్యం చేయకుండా ప్రధాన ఎన్నికల అధికారికి నివేదిక సమర్పించాలని ఆదేశించారన్నారు. ఈ విషయంలో తీసుకున్న త్వరిత చర్యను కృతజ్ఞత పూర్వకంగా అభినందించారు. అదనంగా కలెక్టర్ కాంప్లెక్స్‌లో విద్యుత్ వినియోగాన్ని తగ్గించడానికి ఐ డి ఓ సి లో సోలార్ ప్యానెల్‌లను ఏర్పాటు చేయాలని అభ్యర్థిస్తూ మరొక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ చొరవతో ఇంధన సామర్థ్యం, స్థిరమైన పాలనా పద్ధతులకు దోహదం చేస్తుందన్నారు. అంతేకాకుండా, ప్రస్తుతం కలక్టరేట్ ప్రాంగణంలో వాహనాలు నిలుపు స్థలం ( పార్కింగ్) గురించి ఆందోళనలను లేవనెత్తారు. ఇక్కడ వాహనాలు ప్రస్తుతం చాలా వేడి పరిస్థితులలో సరైన షెల్టర్ లేకుండా వాహనాలు వేడెక్కుతున్నాయని, ఈ అసౌకర్యాన్ని మెరుగుపరచడానికి, వాహనాలకు తగిన రక్షణ కల్పించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అందరు ఉద్యోగుల ప్రయోజనం కోసం ఈ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని మేము ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవి సింగ్, చందర్, దండు స్వామి, గంగాధర్, రామస్వామి, గోవర్ధన్, కీర్థిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నివారణ దినోత్సవం

### సందర్భంగా ర్యాలీ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా టీ బీ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుంచి చేపట్టిన ఈ ర్యాలీని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. నర్సింగ్ విద్యార్థినులు, వైద్యాధికారులు, సిబ్బందితో కలిసి ఆయన ర్యాలీలో పాల్గొన్నారు. టీ. బీ అంతం మనందరి పంతం.. క్షయ వ్యాధి నిర్మూలనకు పాటుపడదాం అని నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. క్షయ వ్యాధి నిర్మూలనకు చేపడుతున్న చర్యల గురించి, వ్యాధి లక్షణాలు, పాటించాల్సిన జాగ్రత్తలు, చికిత్సా విధానం గురించి టీ బీ నియంత్రణ విభాగం అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం, జిల్లా టీ బీ నియంత్రణ విభాగం కో ఆర్డినేటర్ రవిగౌడ్, నర్సింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థినులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గిరిరాజ్ కళాశాల ఎస్సీ హాస్టల్‌కు నూతన భవనం నిర్మించాలి

### పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ కళాశాల ఎస్సి హాస్టల్ కు అదనంగా నూతన భవన నిర్మించాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారం రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిరాజ్ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఎస్సీ హాస్టల్ చాలా సంవత్సరాల క్రితం నిర్మించిందని, ఈ భవనం శిథిలావస్థకు చేరుకొని పైఉచ్చులు ఊడుతూ విద్యార్థులపై పడుతున్న పరిస్థితి నెలకొందన్నారు. విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న పరిస్థితి ఉందని, వెంటనే నూతన బిల్డింగ్ మంజూరు చేసి సమ్మర్ లో పనులు ప్రారంభించాలని, అదేవిధంగా నిజామాబాద్ నగరంలో వేలమంది ఎస్సీ విద్యార్థులు వివిధ రకాల చదువులు చదువుతున్నారని, ప్రస్తుతం ఎస్సీ పోస్ట్ మెట్రిక్ బాయ్స్ విద్యార్థులకు రెండు హాస్టల్ మాత్రం ఉన్నాయని, హాస్టల్ సౌకర్యం లేనందువలన విద్యార్థులు ప్రైవేట్ హాస్టల్స్, రూములలో ఉంటున్నారని తెలిపారు. కావున మరొక ఎస్సీ హాస్టల్ ఎస్సి (సి) నిర్మించి సౌకర్యవంతం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు మనోజ్, సాయికిరణ్, గౌతం, చరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికులకు భద్రత కరువైంది

### భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

### టి యు సి ఐ జిల్లా కార్యదర్శి ఎం. సుధాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు అన్ని విషయాల్లో పూర్తిగా భద్రత కరువైందని టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణరంగ కార్మిక సంఘం (టీయుసీఐ) రాష్ట్ర 3వ మహాసభ పోస్టర్లను టీయుసీఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రామిక భవన్, కోటగల్లి వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయుసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఆర్థిక, ఆరోగ్య భద్రత కరువైందన్నారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులందరికీ లేబర్ కార్డులు అందించాలన్నారు. భవన నిర్మాణ రంగ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను పెంచాలన్నారు. కార్మికులందరికీ బైకులను అందజేయాలన్నారు. ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రైవేటు కంపెనీలకు అప్పగించే ప్రయత్నాలను ఆపాలన్నారు. సంక్షేమ బోర్డులో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవడం రాష్ట్ర మహాసభలో చర్చించి, భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుంటారన్నారు. ఈనెల 25న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణరంగ కార్మిక సంఘం రాష్ట్ర 3వ మహాసభను జయప్రదం చేయాలని జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీయుసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. నరేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు డి. రాజేశ్వర్, నాయకులు పి. రవి, డి. కిరణ్, సాయన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం రాష్ట్ర మహా సభల జయప్రదానికి ప్రచార జాత ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రైతు సంఘం రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని ప్రచార జాత ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో గల సిపిఐ పార్టీ కార్యాలయం ఆవరణలో నిజామాబాద్ జిల్లాలో ఈనెల 25, 26, 27 తేదీల్లో జరుగుతున్న రాష్ట్ర రైతు సంఘం 3వ మహాసభలను జయప్రదం చేయడంలో భాగంగా జిల్లాలో రైతుల్లో, ప్రజల్లో ప్రచారం చేయడానికి ప్రచార జాతను సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజామాబాదులోనే గోనే రెడ్డి ఫంక్షన్ హాల్ లో రైతు సంఘం రాష్ట్ర మహాసభల ప్రారంభ సూచికంగా బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ బహిరంగ సభలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై మాట్లాడటానికి సిపిఐ పార్టీ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సంఘం జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర రైతు సంఘం నాయకులు పాల్గొంటారని, ఈ సభను జిల్లాలోని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నామన్నారు. ప్రధానంగా ఈ మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలపై చర్చతో పాటు జిల్లాకు సంబంధించిన చెరుకు పరిశ్రమలు పసుపు, ఎర్ర జొన్న రైతుల సమస్యలపై ప్రధానమైన చర్చ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై. ఓమయ్య, నాయకులు రాధా కుమార్, మహేష్, కోయడి నరసింహులు, శ్రీరాములు గౌడ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
25-03-2025


# వడదెబ్బ నుండి కాపాడుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



వేసవిలో అధిక ఉష్ణోగ్రత కారణంగా గురయ్యే వడదెబ్బ నుండి కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశంలో మంచిర్యాల ఆర్డిఓ శ్రీనివాస్ రావు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి లతో కలిసి వడదెబ్బ నివారణపై తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వేసవిలో వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు ప్రజలు పాటించవలసిన జాగ్రత్తలు, వడదెబ్బకు గురైన వారిని రక్షించేందుకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లాలోని ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, అనుబంధ శాఖల సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వడదెబ్బకు గురైన వారికి తీవ్రమైన శరీరక ఉష్ణోగ్రత, తలనొప్పి, నాడి వేగంగా కొట్టుకోవడం, నాలుక ఎండిపోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం, మూత్రం పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షికంగా, పూర్తిగా రోగి అపస్మారక స్థితికి చేరుకోవడం జరుగుతుందన్నారు. వడదెబ్బ తగలకుండా చల్లని నీడ ప్రదేశంలో ఉండాలని, ఉష్ణోగ్రత అతిగా ఉన్నప్పుడు గొడుగు ఉపయోగించాలని, తెల్లని వదులు దుస్తులు ధరించాలని, తలపై టోపీ, రుమాలు ధరించాలని, ఎండలో తేలికైన పనులు చేయాలని, ఉప్పు కలిపిన మజ్జిగ, నీరు త్రాగాలని, ఓఆర్ఎస్ సేవించాలని సూచించారు. వడదెబ్బకు గురైన వ్యక్తికి దుస్తులు వదులుగా ఉండేలా చేయాలని, ప్రాథమిక చికిత్స అందించి వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. ఎండలో తిరుగకూడదని, ముదురు రంగు, పాలిస్టర్, బిగుతు దుస్తులు ధరించకూడదని, మత్తు పానీయలు, కూల్డ్రింక్స్ సేవించకూడదన్నారు. జిల్లాలో 74,350 ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉన్నాయని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో, ఆశ కార్యకర్తల వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 4 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 100 ఆయుష్మాన్ ఆరోగ్య ఉప కేంద్రాలు, 650 మంది ఆశా కార్యకర్తల లతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి మండలంలో, ఆరోగ్య కేంద్రంలో ఎపిడమిక్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, మండలాల వారిగా త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో వైద్యాధికారి, ఎస్ఐ, మండల తహశీల్దార్ సభ్యులుగా ఉంటారని, వడదెబ్బ కేసుల వివరాలు, మరణాలను ధృవీకరిస్తారని తెలిపారు. జిల్లాలోని రైల్వేస్టేషన్లు, బస్ స్టేషన్లు, ఉపాధిహామీ పథకం పని ప్రదేశాలలో, చౌకధరల దుకాణాలు, జిల్లాలో గుర్తించబడిన 40 ఇటుకబట్టీలు, నిర్మాణ ప్రాంతాలలో, సింగరేణి గనులలో ఓఆర్ఎస్ అందుబాటులో ఉంటాయన్నారు. జిల్లాలో ఎన్ సిడి నోడల్ అధికారిగా డాక్టర్ ప్రసాద్ ను నియమించడం జరిగిందని, రోజువారిగా ఉష్ణోగ్రతలను పరిశీలించి, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో పరిశ్రమలు, నిర్మాణ సంస్థల ప్రదేశాలలో వడదెబ్బ నివారణపై అవగాహన కల్పించాలని, జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీలు, సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్ జెండర్లు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా ప్రజలకు వివరించాలని సూచించారు. వ్యవసాయ క్షేత్రాలలో పని చేసే సమయాలపై కార్యచరణ రూపొందించి వడదెబ్బ నుండి కాపాడుకోవడంలో రైతులు, కూలీలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయాలు, షాపింగ్ మాల్స్, ప్రధాన కూడళ్ళ వద్ద ఉష్ణోగ్రత తెలిసేలా ప్రదర్శించాలని, మిషన్ భగీరథ ద్వారా అంతరాయం లేకుండా ప్రజలకు త్రాగునీరు అందించేలా నిరంతరం పర్యవేక్షించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో అటవీ, అగ్నిమాపక శాఖ అధికారులు సమన్వయంతో ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. అనంతరం వడదెబ్బ నివారణ సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్యాధికారులు డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ ఎస్ అనిత, డాక్టర్ సీతారామరాజు, డాక్టర్ అనిల్, ఎపిడమలిస్ట్ సుమన్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## న్యాయవాది ఎర్రబాపు హత్య హేయమైన చర్య

### బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాది ఈస్రాయేల్ ఎర్రబాపు దారుణ హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హత్యతోనైన న్యాయవాదులు రక్షణ చట్టం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఎర్ర బాపు హత్య న్యాయవాద వృత్తి, న్యాయవ్యస్థల పట్ల చేసిన క్రూరమై నేర చర్యగా జగన్ పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం అందించే న్యాయవాదులు ఇలాంటి దాడులకు గురి కావడం ఆందోళన కలిగిస్తున్నదని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. హత్య సంఘటనపై త్వరితగతిన నేర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎర్రబాపు కుటుంబానికి న్యాయవాద సమాజం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. హత్యకు పాల్పడిన హంతకులను చట్టం ముందు దోషులుగా నిలబెట్టి చట్ట ప్రకారం శిక్షించే వరకు విశ్రమించబోమని జగన్ పేర్కొన్నారు.

## 26 నుంచి జిజెసి ఖిల్లాలో ఇంటర్మీడియేట్ స్పాట్ వాల్యూవేషన్

### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



26 నుంచి బొటని, జోవాలజీ, కామర్స్, హిస్టరీ, కెమిస్ట్రీ సబ్జెక్టుల మూల్యాంకనం ప్రారంభమవుతుందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ తెలియజే శారు. అధ్యాపకుల ఆర్డర్ కాపీలను ఇంటర్ బోర్డు ఆయా కళాశాల లాగిన్లలో నిక్షిప్తం చేసినట్లు తెలియజేశారు. వెంటనే తమ అపాయింట్మెంట్ ఆర్డర్లను డౌన్లోడ్ చేసుకొని 26వ తేదీన ఉదయం 10 గంటలకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖిల్లా బాలుర జూనియర్ కళాశాల వద్ద మూల్యాంకన కేంద్రంలో అధ్యాపకులు రిపోర్టు చేయాలని ఆదేశించారు. ప్రభు త్వ, ప్రైవేటు, ఎయిడెడ్, ఆయా గురుకుల కళాశాలల ప్రిన్సిపాల్ లు వెంటనే అధ్యాపకులను రిలీవ్ చేయాలని ఆదేశించారు. ప్రైవేట్ ప్రిన్సిపాల్ లు వెంటనే మూల్యాంకనం ఆర్డర్ కాపీలు వచ్చిన అధ్యాపకులను విధుల నుంచి రిలీవ్ చేయనట్లయితే ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు కఠినమైన చర్యలు తీసుకుంటామని ఇంటర్ విద్య అధికారి స్పష్టం చేశారు. నాట్ అప్పాయింట్డ్ లిస్టులో ఉన్న అధ్యాపకులను కూడా మూల్యాంకనం విధుల్లోకి తీసుకుంటామని డి ఐ ఈ ఓ స్పష్టం చేశారు.

## 26న జరిగే చలో హైదరాబాద్ వాయిదా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ తో ఈనెల 26న చేపట్టాల్సిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య, ఉపాధ్యక్షుడు తోపునూరి చక్రపాణి తెలిపారు. ఈ నేపథ్యంలో కూనంనేని సాంబశివరావు ద్వారా అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి సలహదారు వేం నరేందర్ రెడ్డిని, మంత్రి సీతక్కను, కాంగ్రెస్ పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రాలు అందించారు. ఇందులో అందరూ అనుకూలంగా స్పందించి వేతనాలు పెంచడానికి తీవ్రంగా క్రుషిచేస్తామన్నారని తెలిపారు. అదేవిధంగా కోడిగుడ్లు ప్రభుత్వం సరఫరా అంగన్వాడీ కేంద్రాల వలె చేయించడానికి తప్పనిసరిగా క్రుషి చేస్తామని, అందుకు గాను పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు ఉన్నందున చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించవద్దని, సమస్యలు పరిష్కారం చేస్తామని సానుకూలంగా ఉన్నందున ప్రస్తుతం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామన్నారు.

## బోధన్ ఆర్ఐకి నోటీసులు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఇసుక రవాణాలో అంతా తానై వ్యవహరించిన బోధన్ రూరల్ ఆర్ ఐ కి సబ్ కలెక్టర్ వికాస్ మహతో మెమో జారీ చేశారు. సిద్దాపూర్ ఇసుక క్వారీ నుంచి ఇసుక తరలింపు వ్యవహారంలో రూరల్ ఆర్ఐ భారీగా ముడుపులు వసూలు చేస్తున్నారని ఓ టిప్పర్ యజమాని ఫిర్యాదు చేయడంతో సబ్ కలెక్టర్ స్పందించారు.

## ఎడపల్లి సొసైటీ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఆధ్వర్యంలో ఎడపల్లి గ్రామంలో రభీసీజన్ కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను సోమవారం సొసైటీ చైర్మన్ పోలమల్కారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలమల్కారెడ్డి మాట్లాడుతూ...జిల్లా కలెక్టర్,డీసీఓల సూచనల మేరకు 17కంటే తక్కువ తేమ శాతం ఉండేవిధంగా తూర్పారపెట్టి నాణ్యమైన వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులను కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన ఏ-గ్రేడ్ ధాన్యానికి 2320 రూపాయలు అలాగే బి-గ్రేడ్ ధాన్యానికి 2300 రూపాయలు మద్దతు ధర పొందాలని అన్నారు. అలాగే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన విధంగా క్వింటాలుకు రూ.500 బోనస్ పొందాలని సూచించారు.రెవెన్యూ ,సివిల్ సప్లై అధికారుల సహకారంతో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని విజయవంతం చెయ్యాలని చైర్మన్ పోలమల్కారెడ్డి అన్నారు.ఈ ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దన్వాల్, ఏవో సిద్ధిరామేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్,కార్యదర్శి రాజారాం, సోసిటీ డైరెక్టర్ ప్రభాకర్ గౌడ్, నాయకులు బంజకామప్ప,బొబ్బిలి శ్రీనివాస్, పోతన్న,నాగేశ్వర్,రవీందర్ రెడ్డి,శ్రీనివాస్, హైమద్ తదితరులు ఉన్నారు.

## ఉచితంగా బోరు వేయించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు య లమంచిలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్స్ వాడ నియోజకవర్గం బీర్కూర్ మండలం భరంగేడిగి గ్రామంలో మున్నూరు కాపు సంగం కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ వద్ద తన సొంత ఖర్చుతో బోరు వేయించిన ఉమ్మడి రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు యలమంచిలి శ్రీనివాస్ రావు . ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్ , ఎన్ డి సి సి బ్యాంక్ డైరెక్టర్ కమలాకర్ రెడ్డి వర్ని మాజీ ఎంపీపీ బధ్య నాయక్ , నసుర్లా బాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందు పటేల్ , గ్రామ అధ్యక్షులు కోటగిరి గంగోండ్, రెంజర్ల అనిల్, లక్కల పల్లి శ్రీనివాస్, సంగం అధ్యక్షులు నల్లీ లక్ష్మన్, హనుమగొండ, రెంజర్ల రాజు, సురేష్, శివ, అంజయ్య, గోపి, తమ్మూర్ రవి, వర్ని టౌన్ అధ్యక్షులు మొయినుద్దిన్, వర్ని సొసైటీ డైరెక్టర్ గంగప్ప ,తదితరులు, పాల్గొన్నారు.

## నేషనల్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్‌కు విజయ్ విద్యార్థి హరిణి యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నేషనల్స్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు విజయ్ హై స్కూల్ విద్యార్థిని సి. హెచ్. హరిణి యాదవ్ ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ వి. ప్రభాదేవి తెలి పారు. అంతర్ పాఠశాలల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా ఇటీవల వనపర్తి లోని బాలకృష్ణయ్య స్టేడియంలో అండర్ 14 బాలికల 68వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అంతర్ పాఠశాలల ఫుట్బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న నిజామాబాద్ జిల్లా జట్టుకు హరిణి కెప్టెన్ గా నాయకత్వం వహించడం గమనార్హం. అంతేకాకుండా వరుస విజయాలతో జిల్లా జట్టును ఫైనల్ కు చేర్చడంలో హరిణి తనదైన శైలిలో కీలక పాత్రను పోషించింది. అంతేకాకుండా అదిలాబాద్ జట్టుతో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో సైతం అద్భుతమైన గోల్ చేసి జట్టును గెలిపించడంలో బాధ్యత వహించింది. దీంతో తెలంగాణ రాష్ట్ర జట్టులో చోటు సాధించిన హరిణి అంతర్ పాఠశాలల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయస్థాయి ఫుట్బాల్ ఛాంపియన్షిప్ కు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విజయ్ విద్యా సంస్థల వ్యవస్థాపకురాలు డాక్టర్ అమృతలత, అకాడమిక్ డైరెక్టర్ టి. వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పి. సుజాత జాతీయ స్థాయికి ఎంపికైన హరిణి యాదవ్ ను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## మాక్లూర్ మండల పలు గ్రామాలకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు మంజూరు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల పలు గ్రామాలకు (ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ )మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రెండవసారి మంజూరయ్యాయని మాక్లూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవిప్రకాస్ తెలిపారు.అమ్రాద్ తాండ 10 లక్షలు, మామిడిపల్లి గ్రామానికి 10 లక్షలు, దుర్గానగర్ తాండ గ్రామానికి 5 లక్షలు, సింగం పల్లి తండాకు 5 లక్షలు, మాక్లూర్ గ్రామానికి 8 లక్షలు, మెట్టుపల్లి గ్రామానికి 5 లక్షలు, వేణుకిషన్ నగర్ తాండా గ్రామానికి 5 లక్షలు, మెట్టు గ్రామానికి 5 లక్షలు, మొత్తం 53 లక్షలు, ఆర్మూర నియోజకం కాంగ్రెస్ ఇంచార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డీ చొరువతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి మంజూరు చేయించారని తెలిపారు. ఈ సందర్భముగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.

# బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- మాజీ మంత్రి ప్రమేయంతో ఈ నిర్వాహణ జరిగిందని వస్తున్న కథనాలపై విచారణ జరపాలి
- దోషులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలి
- అసెంబ్లీలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త
- గ్రేటర్ హైదరాబాద్ మాదిరిగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో టాక్స్ లో మినహాయింపు కల్పించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

బెట్టింగ్ యాప్ ల ద్వారా ఎంతో మంది యువత తమ జీవితాలతో పాటు తమ కుటుంబాలను విచ్ఛిన్నం చేసుకున్న పరిస్థితులు నెలకొంటున్నాయని, ఇలాంటి యాప్లను నిర్వహించే ఓనర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త ధ్వజమెత్తారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు ఈ మధ్యకాలంలో తెలంగాణలో బెట్టింగ్ యాప్స్ మాఫియా విస్తృతంగా పెరిగాయన్నారు. అనేకమంది మధ్యతరగతి యువత ఈజీ మనీకి అలవాటుపడి ఈ బెట్టింగ్ ఊబిలో పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. యువత ఈ యాప్స్ వలన పెద్ద మొత్తంలో డబ్బు కోల్పోయి ఆర్థికంగా, మానసికంగా క్రుంగిపోయి ఆత్మహత్యలు చేసుకున్నారని, దాని కారణంగా వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాపోయారు. ఈ మధ్య ఒక మీడియా పత్రికలో ఒక మాజీ మంత్రి ప్రమేయంతో ఈ యాప్స్ నిర్వాహణ జరిగిందని వస్తున్న కథనాలపై విచారణ జరపాలన్నారు. ప్రభుత్వం కేవలం కొందరు ప్రమోటర్లకు నోటీసులు పంపి కేసులు బుక్ చేసి చేతులు దులుపుకోవడానికే పరిమితం కాకుండా అసలైన దోషులను గుర్తించి ముఖ్యంగా యాప్ ఓనర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. దోషులను వదిలేస్తే వేల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని, గతంలో డ్రగ్స్ కేసు నిరుగార్చినట్టు కాకుండా ఈ బెట్టింగ్ మాఫియా పై పూర్తి స్థాయి విచారణ జరపాలని, దోషులు ఎంతటి వారినైనా ఉపేక్షిచకుండా చర్యలు తీసుకొవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

### ఆస్తి పన్ను పై వడ్డీ మాఫీ వెసులుబాటు కల్పించాలి

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వన్ టైం సెటిల్మెంట్ ద్వారా ఆస్తిపన్ను బకాయిలపై 90% వడ్డీ మాఫీ కల్పిస్తూ ప్రిన్సిపల్ ం 10 శాతం వడ్డీ చెల్లిస్తే పూర్తిగా పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పించి ఈ పథకం ద్వారా జిహెచ్ఎంసి రూ.300 - రూ.500 కోట్ల ఆదాయం సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కానీ తెలంగాణలోని 13 మునిసిపల్ కార్పొరేషన్లకు కూడా ఏలాంటి వెసులుబాటు కల్పించలేదని, నిజామాబాదు వంటి కార్పొరేషన్లకు కూడా ఆస్థిపన్ను వడ్డీ మాఫీ వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేసారు.



## బాన్సువాడ తాత్కాలిక గ్రంథాలయంకు కుర్చీలు, కూల్ వాటర్ ట్యాంకును అందజేత

### భాజపా నాయకుడు శ్రీనివాస్ గార్గే..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



భారతీయ జనతా పార్టీ బాన్సువాడ నియోజక వర్గ నాయకులు శ్రీనివాస్ గార్గే ఆధ్వర్యంలో సోమవారం మినీ స్టేడియంలో గల తాత్కాలిక గ్రంథాలయంలో విద్యార్థుల కోసం కూల్ వాటర్ ట్యాంక్, చదువుకోవడానికి అనుకూలంగా ఉండే 20 కుర్చీలు , 20 ప్యాడ్స్, ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి సహాయ సహకా రాలు అవసరమున్న ముందుండి ఆదుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వం లోనే నూతన గ్రంథాలయ భవనం నిర్మాణం కొరకు ,మౌలిక వసతుల కొరకు 60 లక్షల రూపాయలను ప్రభుత్వం సాంక్షన్ చేసిన, మరి స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యంగా వ్యవహరించి ఆ నిధులను సద్వినియోగపరచుకోలేదు. ఇప్పటికైనా అధికారులు ఆ నిధుల విడుదల గురించి ప్రయత్నం చేసి విద్యార్థులకు నూతన గ్రంథాలయాన్ని నిర్మించి ఇవ్వాలని కోరారు. లేనియెడల భారతీయ జనతా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు తుప్తి శివప్రసాద్, సీనియర్ నాయకులు ర్యాల మోహన్ రెడ్డి, అర్సపల్లి సాయిరెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ దావుగారి డాకయ్య, మాజీ మండల అధ్యక్షులు ముత్యాల సాయిబాబా, బీర్కూరు మండల అధ్యక్షులు హాయ్ కిరణ్, రాజాసింగ్, ప్రధాన కార్యదర్శి బోద లక్ష్మణ్,మాజీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు నాంపల్లి శ్యామ్ కుమార్ లు ,పాల్గొన్నారు.

TIMES OF VARTHA (25-03-2025)MADDKAA_times of varha main (13-2).qxd 3/25/2025 6:03 AM Page 5



# ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం గుండాయిజం...

**ఎలమంచిలి శ్రీనివాసరావు రౌడీయిజాన్ని పెంచి పోషిస్తున్నారు.**

**ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని బద్లాం చేయడం సిగ్గుచేటు...**

**ఎలమంచిలి శ్రీనివాసరావు గుండాయిజం చేసి ఆయన అనుచరులతో తమపై రోజా ఉన్న చూడకుండా దాడి చేయించాడు...**

**కోటగిరి మండలకాంగ్రెస్ కార్యకర్తలు**

టైమ్స్ ఆఫ్ వార్తు– బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గంలో ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం గుండాయిజం రౌడీయిజం చేస్తున్నారని ఎలమంచిలి శ్రీనివాసరావు గుండాయి జాన్ని పెంచి పోషిస్తున్నారని, కోటగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు జుబేర్ తో పాటు ఇతరులు ఆరోపించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిన్న రాత్రి అనగా ఆదివారం నాడు రాత్రి మేం పని మీద నిజాంబాద్ వెళ్లి తిరిగి వచ్చి వర్నిలో చాయ్ తాగడానికి సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో చాయి బండి దగ్గర ఆగిన సందర్భంలో చాయ్ తాగుతూ మేము మాట్లాడుకుంటుంటే ఎలమంచిలి శీను అంట ఆయన మనుషులు కోటగిరి లో మా శీనన్నకు వ్యతిరేకంగా రాజకీయాలు చేస్తున్నారు మీకు ఎంత ధైర్యం రా మా శీనన్న మీద రాజకీయాలు చేయటానికి మిమ్మల్ని బతకనీయం రా అని వర్ని మండల కేంద్రానికి చెందిన దత్తు మాకు ఆయన పేరు తెలిసింది, మేస్త్రి శ్రీను శ్రీనివాస కాలనీ, ఈదరహర్ష టిల్లు మమ్మల్ని కర్రలు, రాళ్లు కత్తుల తో మారణాయుధాలు తో దాడి చేయడానికి ప్రయత్నం చేస్తే మేము ప్రాణభయంతో పారిపోగా ఈ విషయం తెలిసిన మా బంధువులు హితులు సన్నిహితులు మిత్రులు కోటగిరి నుండి వచ్చేటప్పటికి ఈ ఎలమంచిలి శీను మనుషులు వాళ్ళ వర్గాన్ని జమచేసి ఉల్టా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మనుషులు మీరు మిమ్మల్ని బతకనీయం మీ సంగతి చూస్తాం మాకు అడ్డు లేదు అనే ఒక భయానక వాతావరణం సృష్టించి ఉల్టా సోషల్ మీడియాలో వాళ్లకు అనుకూలంగా ప్రచారం చేసుకోవడం చాలా సిగ్గుచేటు. మా గ్రామంలో గాని బయట గాని మేము చాలా మర్యాద పూర్వకంగా బతికే మనుషులం, మా సార్ ఎప్పుడు మమ్మల్ని మర్యాదగానే బతకమని చెప్పారు .ఎలమంచిలి శీను నువ్వు నీనీ అనుచరులతో ఎందుకు దాడి చేయించావో చెప్పాలి ఈ గుండాలతో నువ్వు గుండా రాజ్యం నెల కొల్పాలను కుంటున్నావా, మేము రంజాన్ ఉపవాస దీక్షలో ఉ ండి దారిలో ఇఫ్తార్ టైం అయినా తర్వాత మేము చాయ్ తాగుతూ ఉంటే నీ గుండాలు ఇంత దారుణానికి ఒడిగడతారా మిమ్మల్ని మీ గుండాలని భగవంతుడు మిమ్మల్ని ఎన్నటికీ క్షమించడు.

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోండి



**ఎంఈఓ వీరపనేని శ్రీనివాసరావు**

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ వీరపనేని శ్రీనివాసరావు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని ప్రొద్దుటూరు పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని ఆట వస్తువులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య బోధించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతోపాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందజేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు తమ ప్రతిభను చాటి ఉన్నత స్థానాల్లో నిలిచి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమర్థవంతమైన విద్యా నైపుణ్యాలు కలిగి ఉన్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకోవాలని సూచించారు. అన్ని విధాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యానందిస్తున్న నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాల మోజులో పడి డబ్బులను వృధా చేసుకోవద్దని తల్లిదండ్రులకు సూచించారు. మరికొద్ది రోజుల్లో పదవీ విరమణ చేయనున్న ఎంఈఓ శ్రీనివాసరావుని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సైదులు, ఉపాధ్యాయులు కృష్ణారావు,సరళ,శ్రీనివాస రావు ప్రభాకర్, విజయలక్ష్మి,అంగన్వాడి ఉపాధ్యాయులు సులోచన పాల్గొన్నారు.

# దాచుకొన్న డబ్బులు కాజేసిన పోస్ట్ మాస్టర్...

**6నెలల జైలు.. వెయ్యి జరిమానా...**

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎంతో కష్టపడి పోస్ట్ ఆఫీసులో దాచుకున్న డబ్బులను పోస్ట్ మాస్టర్ కాజేశాడని,పోస్టాఫీస్ ఉ న్నతధికారుల విచారణలోవెల్లడికాగా పోలీస్ స్టేషన్లో పిర్యాదుతో కోర్టులో విచారణ అనంతరం నిందితునికి 6 నెలలజైలు శిక్ష,వెయ్యిరూపాయల జరిమానా విధించిన ఘటన ఎడపల్లి మండలం లోని ఠాణాకలాన్ గ్రామంలో చోటుచేసుకొంది.వివరాలిలా ఉన్నాయి.ఠాణాకలాన్ గ్రామానికి చెందిన కృష్ణమూర్తి స్థానిక పోస్టాఫీస్ లో 2014లో పోస్టుమాస్టర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. గ్రామానికి చెందిన పలువురు తమ పేరుతో ఆన్లైన్ అకౌంట్లు తెరిచి రికారింగ్ డిపాజిట్, సుకన్య సమృద్ధి యోజన స్కీంల కింద పొదుపు ఖాతాలో ప్రతి నెల డబ్బులు దాచుకున్నారు.ఇలా పొదుపు చేసే సమయంలో ప్రతినెల పుస్తకములు నమోదు చేసి, ఖాతాదారులకు ఇస్తున్నాడు కానీ పోస్ట్ మాస్టర్ కృష్ణమూర్తి డబ్బులు తన వద్దే ఉంచుకున్నాడు.ఈ క్రమంలో నూతనంగా వచ్చిన అసిస్టెంట్ సూపరిండెంట్ అఫ్ పోస్ట్ ఆఫీస్ నిరంజన్ ఠాణాకలాన్ పోస్టాఫిస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈతనిఖీల్లో పోస్టాఫీస్ లో జమచేయాల్సిన రూ. 35,771లు లను జమచేయకుండా తను స్వంతానికి వాడుకొన్నట్లు విచారణలో తేలింది.దీంతో ఆ అధికారి స్థానిక ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి కోర్టుకు పంపారు.ఈ క్రమంలో 11సంవత్సరాలనుండి కేసు కొనసాగగా నేరంరుజువు కావడంతో సోమవారం బోధన్ కోర్టు నిందితుడు కృష్ణ మూర్తికి 6నెలల జైలు శిక్ష, రూ. ఒక వెయ్యి జరిమానా విధించింది.

# ప్రశాంతంగా ముగిసిన మూడో రోజు పరీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి




గాంధారి మండల కేంద్రంలో మూడో రోజు పదో తరగతి ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. గాంధారిలో 245 మంది విద్యార్థులు, పోతంగల్‌లో 129 మంది విద్యార్థులు పరీక్ష కు హాజరయ్యారని మండల విద్యాధికారి శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పరీక్షలు ప్రశాంతంగా జరిగినందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు విజయవంతంగా ముగిశాయని ఆయన పేర్కొన్నారు. మండలంలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ సిబ్బందిని ఉంచామని తెలిపారు. పరీక్షలు లు విజయవంతం గా ముగిసేందుకు సహకరించిన ఉపాధ్యాయులు, పోలీస్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఆశ కార్యకర్తల ముందస్తు అరెస్టు...

టైమ్స్ ఆఫ్ వార్త– బాన్సువాడ:

తమ సమస్య ల పరిష్కారం కోసం శాంతి యుతంగా నిరసన తెలిపేందుకు హైదారాబాద్ కు బయలుదేరిన ఆశ కార్యకర్తలను ముందస్తు అరెస్టు చెయ్యడం సరైంది కాదని సి ఐ టి యు జిల్లా కమిటి సభ్యుడు సురేష్ గొండ తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హైదారాబాద్ లోని కోటిలో గల కమిసినర్ కార్యలయం ముట్టడి కి బయలు దేరిన ఆశ కార్య కర్తలను అరెస్టు చెయ్యడం హేయమైన చర్య అని పేర్కొన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెసు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆశ కార్యకర్తల న్యాయమైన 18డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ హైదారాబాద్ కు బయలుదేరిన ఆశ కార్యకర్తలను అక్రమ అరెస్టు లకు పాల్పడకుండా వారి న్యాయ మైన 18 డిమాండ్ లను పరిష్కరించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వారి డిమాండ్లను పరిష్కరించాలని లేని యెడల ఈ ఉద్యమంను తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో అమ్మ ఓడి



టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి

గాంధారి మండల కేంద్రం లో సోమవారం రోజు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం లో గర్భిణీలకు వైద్య సేవలు నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ డా. సాయికుమార్ తెలిపారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలో ని గర్భిణీలకు ప్రతేకంగా అమ్మ ఒడి కార్యక్ర మం ద్వారా శిబిరం నిర్వహించి, మందులు పంపిణి చేసినట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రిల్లోనే సాధారణ ప్రసవం అయందుకు అవగాహనా కల్పించినట్లు పేర్కొన్నారు

# అఖండ హరినామ సప్తలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి

గాంధారి మండలంలోని సీతయ్య పల్లి గ్రామంలో గత వారం రోజులుగా కొనసాగుతున్న అఖండ హరినామ సప్త చివరి రోజు కావడంతో అఖండ హరినామ సప్త కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు సప్త ముగింపు సందర్భంగా వమాన్రావు మహారాజ్ భక్తులకు కీర్తనలు చెప్పారు. గ్రామంలో భక్తులు ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# 30 ఏండ్ల సుదీర్ఘ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

**- మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం.**



టైమ్స్ ఆఫ్ వార్త – బిక్కనూర్ /కామారెడ్డి

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 30 ఏండ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ జరిగిందని మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా నాయకులు కుంటోళ్ల యాదగిరి మాదిగ అన్నారు. సోమవారం నాగిరెడ్డిపేట మండలం పోచారం గ్రామంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డాక్టర్. అంబెద్కర్ విగ్రహనికి, పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు మార్చి 20 న నిండు శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును అమలు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 30 ఏళ్లుగా సుదీర్ఘ పోరాటం ఫలితం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి హయంలో శాసనసభల్లో బిల్లు ఆమోదం పెట్టారని ఈ నెల నుండి ప్రభుత్వం ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు వేసిన వర్గీకరణతోనే జారీ చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తొంట సాయిలు మాదిగ, ప్రధాన కార్యదర్శి కుంటోళ్ల రాజు, సహాయ కార్యదర్శి రాజుపేట రవి, ప్రచార కార్యదర్శి నాగరాజు, కర్రోల బాబు, రాజగల్ల పద్మారావు, కర్రోళ్ల రాములు, కరోల శ్రీను, కర్రోల్ల ప్రవీణ్, కరోల్ల పద్మారావు, కుంటోళ్ల సాయిలు, భూమయ్య, కిషన్, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షయవ్యాధి నివారణపై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



టీబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా పురస్కరిం చుకొని మండల వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పలు గ్రామ పంచాయతీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఆయాగ్రామ పంచాయతీ భవనంలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల వైద్యాధికారులు, సెక్రటరీలు మాట్లాడుతూ... గతంలో క్షయవ్యాధికి సరైన మందులు అందుబాటులో ఉండేవి కావని, వ్యాధిని గుర్తించడంలో ఆలస్యం చేయడం వలన వ్యాధి నయం కావడానికి ఇబ్బందిగా ఉండేదని, కానీ ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదని అన్నారు.వారం రోజులపాటు దగ్గు,సాయంత్రం సమయంలో జ్వరం, బరువు తగ్గడం,ఆకలి మందగించడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి క్షయవ్యాధి పరీక్షలు చేయించుకోవాలని కోరారు.గతంలో క్షయవ్యాధికి అధికంగా మందులు వాడాల్సి వచ్చేదని కానీ ప్రస్తుతం అలా కాకుండా ఒకే రకం అయినటువంటి మాత్రాలతో వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చని వారు తెలిపారు.ఈ సంధర్భంగా క్షయవ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం నెలకు రూ. వెయ్యి చొప్పున పోషణభత్యం అందిస్తుందని పేర్కొన్నారు.టీబి ముక్త్ భారత్ లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిపి సెక్రటరీలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీకగా కార్యక్రమాలు అభినందనీయం

**తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హంధాన్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



జర్నలిస్టులు మతసామరస్యానికి ప్రతీకగా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ అన్నారు. రంజాన్ మాసం పురస్కరించుకుని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. మత పెద్దల ఆధ్వర్యంలో మతబోధనలు మత ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాహెర్ బిన్ హందాన్ తో పాటు మాజీ కార్పొరేటర్ ఖుద్దుస్, సీనియర్ నాయకులు జావీద్ అక్రమ్, బీజేపీ మైనార్టీ మోర్చా నాయకులు మునీర్, రషీద్, జర్నలిస్టులు హాజరయ్యారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మైనారిటీల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం భినందనీయమని తాహెర్ బిన్ హందాన్ కొనియాడారు. హిందూ ముస్లింలు సోదర భావంతో ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శేఖర్ కార్యవర్గ సభ్యులు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినవారికి జైలుశిక్ష...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తూ పట్టుబడిన ముగ్గురు వ్యక్తులకు బోధన్ కోర్టు ఒక రోజు జైలుశిక్ష విధించింది.వివరాలిలా ఉ న్నాయి.జాన్కంపేట్ గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఈనెల 21న గ్రామ శివారులో బహిరంగ ప్రదేశంలో సేవిస్తూ ఉండగా అటుగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు వారిని పట్టుకొని కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు.ఈ మేరకు సోమవారం ముగ్గురు వ్యక్తులను కోర్టులో ప్రవేశపెట్టగా బోధన్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఒకరోజు జైలు శిక్షను విధించారు.ఈ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
23-03-2025


# రాజ్యాంగ పరిరక్షణ కోసం గ్రామ గ్రామాన జై బాపు, జై భీమ్, జైసంవిధాన్ ర్యాలీలు

**కొత్తగూడెం, భద్రాచలం, అశ్వరావుపేట, నియోజకవర్గాల రాష్ట్ర కోఆర్డినేటర్ టిపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ పిలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త – ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి:



భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌ను నిండు పార్లమెంట్‌లో అవమానించిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా లక్ష్యంగా చేసుకొని జై బాబు, జై భీమ్,జై సంవిధాన్ బచావో, అభియాన్ చారిత్రాత్మక అభియాన్‌ను దేశవ్యాప్తంగా నిర్వహించాలన్న ఏఐసీసీ పిలుపుమేరకు తెలంగాణ ప్రజా ప్రచారానికి ప్రారంభించాలన్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోని బ్లాక్ పట్టణ గ్రామాలలో దీక్షలను నిర్వహించాలనీ టిపిసిసి నిర్ణయించిందని టిపిసిసి రాష్ట్ర అబియాన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వరావు పేట, భద్రాచలం నియోజకవర్గాల కోఆర్డినేటర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్ వెల్లడించారు. భద్రాదికొత్తగూడెం జిల్లా భద్రాచలం, అశ్వరావుపేట నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ అభియాన్ పేరుతో గ్రామ గ్రామాన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేపట్టాలని కోరుతూ ఆదివారం రాత్రి ఏర్పాటుచేసిన సన్నాహక ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత గణత్ర రాజ్యం ఏర్పడి 75 సంవత్సరాల వార్షికోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగాన్ని, స్వాతంత్ర్య ఉద్యమ ఆదర్శాలను రక్షించడానికి కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే కట్టుబడిఉందని తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ వారసత్వాన్ని, రాజ్యాంగాన్ని కాపాడడం, రక్షించడం, అదేవిధంగా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత దృష్ట్యా బాబు జై భీమ్ జై సంవిధాన్ బచావో పాదయాత్రను దేశవ్యాప్తంగా చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి జిల్లా కోఆర్డినేటర్ ప్రమోద్ కుమార్ వివరించారు. భారతీయ జనతా నాయకులు రాజ్యాంగంపై ప్రమాణం చేసి కేంద్ర మంత్రి పదవులు నిర్వహిస్తూనే రాజ్యాంగాన్ని మార్చాలన్న దృక్పథంతో వారు ప్రసంగించే ప్రతి సభలో బిఆర్ అంబేద్కర్ ను అగౌరవ పరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన నిశితంగా విమర్శించారు. అంతేగాక కేంద్రంలోని ప్రభుత్వం తోపాటు వారు ప్రాతినిథ్యం వహిస్తున్న రాష్ట్రాలలో ప్రజా ప్రయోజనాలను ద్రోహం చేస్తున్నారని అంతేగాక అణగారిన వర్గాల ప్రజల హక్కులపై దాడులు నిర్వహిస్తూనే, ప్రజల మధ్య మత రాజకీయాలు చేసేందుకు కుయుక్తులు పన్నుతున్నారని ఆయన విమర్శించారు. ప్రతి జిల్లా ప్రతి పట్టణ కేంద్రాలలో, ప్రతి గ్రామంలో ఉన్న కాంగ్రెస్ క్యాడర్ ను అప్రమత్తం చేస్తూ రాహుల్ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రస్తుత సమయంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి స్వాతంత్ర పోరాట చరిత్రను యువకులకు, విద్యార్థులకు తెలపడమే తమ బాధ్యత అని అన్నారు. నాటి స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారు భారతదేశ ప్రజలను ఎలా ఇబ్బంది పెట్టారో ఈ రోజుల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం (మోడీ అమిత్ షా) లు ప్రజా వ్యతిరేక విధానాలను మను మార్గాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, టిపిసిసి అధ్యక్షులు చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లాలని ప్రమోద్ కుమార్ వివరించారు. డిసిసి అధ్యక్షులు పోడేం వీరయ్య మాట్లా డుతూ తెలంగాణ పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో భారతదేశంలోనే ప్ర ప్రధానంగా గ్రామ గ్రామాన పాదయాత్ర చేసి తెలంగాణను ముందు వరుసలో ఉంచాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ రాష్ట్రంలో పాదయాత్రలను నిర్వహించి ముందు వరసలో ఉంచుతానని ఆయన హామీ ఇచ్చారు. ఎంపీ గారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మారుద్దామని కుట్రలు చేస్తున్నది ప్రజలను ఎంత చైతన్యం చేసి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సాయి రఘురాం రెడ్డి, కారం వెంకటయ్య ,MLA పాయం వెంకటేష్, డిసిసి ప్రెసిడెంట్ వీరయ్య, కోరం కనకయ్య, రవిశిరెడ్డి, నాగ సీతారాములు, శ్రీనివాస్, శీను, ఎర్రటి కోటేశ్వరరావు, చీకటి కార్తిక్, సురేష్, నరసింహ రావు, మహమూద్ ఖాన్, అనుబంధ సంఘాలు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## బాన్సువాడలో రాజకీయంలో రాజుతున్న అగ్గి..!

**ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ ఏనుగు రవీందర్ రెడ్డి వర్గా విభేదాలు..!**

**బలవుతున్న నాయకులు కార్యకర్తలు...**

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం మరో రాయలసీమను తలపిస్తుంది. ఒకపక్క బాన్స్వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్గం, మరో పక్క బాన్సువాడ కాంగ్రెస్ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి వర్గాల మధ్య వార్ కొనసాగుతుంది. వీరి ఇద్దరి మధ్య కొనసాగుతున్న వర్గా విభేదాలు వల్ల పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు బలైపోతున్నారు. ఇటీవల బాన్స్వాడ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దామంచ గ్రామానికి చెందిన ఇగ్బాల్ పటేల్ కు షాది ఖానా నిర్మాణం కోసం నిధులు మంజూరు కాక, ఆ భవనాన్ని ఇక్బాల్ నిర్మించకుండా ఎమ్మెల్యే కు చెందిన కొంతమంది అనుచరులు అడ్డుపడ్డారు. ఈ దెబ్బకు కోలుకోలేక ఆసుపత్రి పాలైన ఇక్బాల్ తిరిగి కోల్కొని ఎంపీ సురేష్ షెట్కర్ నుంచి ఎంపీ కోట కింద 25 లక్షల రూపాయలు గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించుకున్నారు. ఈ పనులు చేయడానికి ఇక్బాల్ సిద్ధమవుతుండగా, ఇక్బాల్ ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం కి చెందిన వాడు కావున అతనికి పనులు అప్పగించవద్దు అంటూ ఎమ్మెల్యే అనుచరులు సంబంధిత శాఖ అధికారులపై ఒత్తిడి తెచ్చి పనులు నిలిపివేశారు. ఇది తట్టుకోలేక మానసికంగా కృంగిపోయిన ఇక్బాల్ గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు. ఇదే ఉండగా పోచారం శ్రీనివాస్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలను, నాయకులను విస్మరిస్తూ తన మనుషులకు పనులు అప్పగిస్తున్నారంటూ ఈనెల 21న బాన్సువాడ నయోజకవర్గం నుంచి ఏనుగు రవీందర్ రెడ్డి వర్గీయులు పెద్ద ఎత్తున చలో నిజామాబాద్ కార్యక్రమం చేపట్టి పోచారం శ్రీనివాస్ రెడ్డి పనితీరుపై ఫిర్యాదు చేశారు.

## బొంకన్పల్లి గ్రామంలో దొంగల బీభత్సం

**ఐదు తులాల బంగారం చోరీ..**

టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్





మాక్లూర్ మండలం బొంకన్పల్లి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలు, 5 తులాల బంగారం. కొంత నగతు దోసుకెళ్లిన ఘటన వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు, ఇంటి యజమాని, కూతురు దగ్గరికి వెళ్లడంతో అది చూసిన దొంగలు ఆ ఇంటి తాళం పగలగొట్టేసి చోరీ చేయడం జరిగినది. సోమవారం రోజున ఉదయకాల సమయంలో ఆ చుట్టుపక్కన ఉన్న కాలనీవాసులు తాళం పగలగొట్టి,తలుపులు తెరిచి ఉండడంతో, గ్రామస్తులు ఇంటి యజమానికి ఫోన్ చేయగా, ఇంటి యజమాని కూతురు దగ్గరికి వెళ్లానని చెప్పడని అన్నారు.అక్కడున్న స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, పోలీసులు వచ్చి పరిశీలించారు.ఇంటి యజమాని కట్కే శారద, ఇంట్లో ఉన్న వస్తువులు చింతల మందర చేసి, బీరువాను, మరియు ఫ్రిజ్ ను ధ్వంసం చేసి, బియ్యం సంచిలో ఉన్న ఐదు తులాల బంగారాన్ని గోంగిలించారని తెలుపగా. పోలీస్ సిబ్బంది, వేలిముద్రల సేకరణ సిబ్బంది, సీఐ. పరిశీలించారని, శారద పిర్యాదు మేరకు ఇంచార్జ్ ఎస్సై లక్ష్మయ్య కేసు నమోదు చేసుకొని విచారణ చేపడతామని తెలిపారు.

## చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ ఆరోగ్య క్షయ (టీబీ ) దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



ప్రపంచ ఆరోగ్య క్షయ (టీబీ ) దినోత్సవం సందర్భంగా చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రజలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో చింతకాని వైద్యాధికారి డాక్టర్ సాయికుమార్ గారు క్షయ వ్యాధి సమాజంలో చాలా భయంకరమైన స్థితిలో ఉన్నది కాబట్టి ఈరోజు క్షయ దినోత్సవ సందర్భంగా ప్రజలకు అవగాహన కొరకు ఈ సదస్సును ఏర్పాటు చేయనైనదిఅనీ చెప్పినారు. ముఖ్యంగా క్షయ వ్యాధి యొక్క లక్షణాలు మనిషిమూడో వంతు బరువు కోల్పోవడం వారానికి పైగా జ్వరం సాయంత్రం పూట రావడం అదేవిధంగా ఎడతెరిపి లేని దగ్గు. దగ్గుతో పాటు కళ్లే రావడం ముఖ్యమైన లక్షణములుగా గుర్తించవచ్చునని. ఈ రకమైన లక్షణాలు ఎవరికైనా కనిపించిన వెంటనే దగ్గరలోని ఉపకేంద్రం గాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని వచ్చి వెంటనే పరీక్ష చేయించుకొని నిర్ధారణ అయినట్లయితే దానికి తగిన మందులు పూర్తిగా ప్రభుత్వం ఉచితంగా ఇవ్వనైనదని చెప్పినారు. మరియు అదేవిధంగా ఈ జబ్బు అంటువ్యాధి కావున తగిన జాగ్రత్తలు తీసుకుంటే. దగ్గు వచ్చినప్పుడు చేతికి చేతి రుమాలు అడ్డుపెట్టుకొని తగిన జాగ్రత్తలు తీసుకోమని అదేవిధంగా సమాజానికి కూడా వ్యాధిని ప్రబల కుండా చేయవలెనని ఆరోగ్య విద్య గడిపినారు.. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ స్ కృష్ణారావు ,నాగేశ్వరావు, గ్రీష్మ,ల్యాబ్ టెక్నీషియన్ సైదులు ,ఉదయ్ కుమార్, శ్రీనివాస్, సునీల్ ,భారతి మొదలగు వైద్య సిబ్బంది పాల్గొనారు.

# జై బాపు జై భీమ్.. జై సంవిధాన్ అభియాన్ ప్రచారం..

**జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన ..**

**కార్యక్రమం లో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం,**

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి



ఏఐసీసీ పిలుపు మేరకు హెూటల్ సామ్రాట్ బాలానగర్ %శ్రీ%లో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన లి" జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ " అభియాన్, జిల్లా ప్రచార సమావేశం కార్యక్రమానికి హాజరైన సమన్వయకర్తలు తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఏం.ఏ ఫహీమ్, తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్పర్సన్ శోభా రాణి బండ్రు , టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉజ్మా షకీర్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు బండి రమేష్, కొలన్ హన్మంత్ రెడ్డి, తోటకూర వజ్రెష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజానోళ్ళ లక్ష్మి. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ, మహిళ కాంగ్రెస్, అనుబంధ సంఘల ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నేతలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ మహెూత్సవంలో పాల్గొన్న కాసుల




టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

కాంగ్రెస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన జై బాపు .. జై బీమ్... జై సంవిధాన్... మహెూత్సవంలో పాల్గొన్న తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాల్ రాజ్ , సమన్వయ కర్త కత్తి వెంకట స్వామి, నరేష్ జాదవ్, నియోజక వర్గ ముఖ్య నాయకులూ పాల్గొనడం జరిగింది.

## రేపు పెద్ద మల్లారెడ్డి తైబజార్ వేలం పాట

టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్



బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామపంచాయతీ తై బజార్ 2025-26 సంవత్సర తైబజార్ వేలంపాట బుధవారం రోజున గ్రామ ప్రత్యేక అధికారి ఆనందం ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తై బజార్ వేలంపాట లో పాల్గొనేవారు సమయానికి హాజరు కావాలని కోరారు.

## ఎలమంచి శ్రీనివాసరావు పై దాడికి యత్నం

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్స్వాడ నియోజకవర్గంలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి వర్గాల మధ్య జరుగుతున్న పోరు కొంతమంది నాయకులు, కార్యకర్తలు బలైపోతున్నారు. రెండు రోజుల క్రితం బీర్కూరు మండలం దామరంచ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి వర్గానికి చెందిన ఇక్బాల్ అభివృద్ధి పనులు చేయకుండా పోచారం శ్రీనివాస్ రెడ్డి కి సంబంధించిన కొంతమంది అనుచరులు అడ్డుపడి తో మానసికంగా కృంగిపోయిన ఇక్బాల్ శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయంలో పోచారం అనుచరులపై ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం మీడియా సమావేశం నిర్వహించి పోచారం వర్గంపై ఆరు పనులు చేయడంతో దీనిని జీర్ణించుకోలేక కొంతమంది వచ్చారు శ్రీనివాస్ రెడ్డి అనుచరులు ఏనుగు రవీందర్ రెడ్డి వర్గంపై దాడులకు పాల్పడుతున్నారు. తాజాగా ఆదివారం అర్ధరాత్రి ఎమ్మెల్యే అనుచరులు కోటగిరి నుంచి పెద్ద ఎత్తున కత్తులు , కర్రలతో వర్ని వెళ్లి అక్కడ హల్చల్ చేశారు. మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు ఎలమంచి శ్రీనివాసరావు పై దాడికి యత్నించారు. కొంతమంది కాంగ్రెస్ కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డారు. పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే అనుచరులు హంగామా సృష్టించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీస్ బలగాలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని వారిని సముదాయించడానికి ప్రయత్నించినప్పటికీ, వారు వినిపించుకోకుండా హల్చర్ చేశారు. చివరికి పోలీసులు లాటికి పని చెప్పాల్సిన అవసరం ఏర్పడింది. గుంపులు గుంపుగా చేరిన వారిని చెదరగొట్టడానికి స్వల్పంగా లాటి చార్జి చేసి చెదరగొట్టారు.

## సంస్మరణ సభలో పాల్గొన్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి..

టైమ్స్ ఆఫ్ వార్త– బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ లోని కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పాలన అధికారి టి విజయ్ కుమార్ సంతాప సభలో పాల్గొన్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి. బాన్సువాడ డివిజన్ కార్యాలయంలో పాలన అధికారిగా బాధ్యతలు నిర్వహించిన పి. విజయ్ కుమార్ ఈనెల 22న ఆకస్మాత్తుగా మరణించడం జరిగింది .ఈ సందర్భంగా డివిజన్ కార్యాలయం సిబ్బంది ఆయన సంతాప సభను ఏర్పాటు చేసి, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన కార్యాలయంలో చేసిన సేవలు గురించి కొనియాడారు .ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది సంగమేశ్వర్ గుప్తా, ఆర్ ఐ అశోక్, అంజు తోపాటు రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

## గాంధారిలో శ్రీజగదాంబ మాత, శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి విరాళాలు

టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి



గాంధారి మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీశ్రీ జగదాంబ మాత శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యుడు హెమ్ సింగ్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధన్ సింగ్ తాండ కు చెందిన జగ్మాల్ నాయక్ , అదే గ్రామానికి చెందిన కోలా గబ్బర్ సింగ్ మరియు తాండ పెద్ద నాయకులు,కారోబార్, ధన్ సింగ్ తాండ ప్రజలు అందరు కలిసి విరాళం గా రూ.42000లు అందించారని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ధన్ సింగ్ తాండ ప్రజల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సేవాలాల్ భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మదారమ్మ చిత్రపటానికి పలువురు నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ రైల్వే కాలనీకి చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ నాగుల్ మేర మాతృమూర్తిషేక్ మదారమ్మజి చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, గ్రామ పెద్దలు నన్న క అప్పారావు, వంకాయలపాటి వెంకటరమణ, బైరబోయిన హనుమంతరావు ,పలువురు ఉపాధ్యాయులు ,రాజకీయ పార్టీల ప్రతినిధులు, బంధుమిత్రులు చిత్రపటానికి నివాళులర్పించారు .



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
25-03-2025


# బొక్కలగూడెం ఇకనుండి వెంకట్రావుపల్లి గ్రామం

● మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు

వర్ధన్నపేట,24మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:



బొక్కలగూడెం గ్రామం పేరు ఇకనుండి వెంకట్రావుపల్లి గ్రామంగా మార్పు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. వర్ధన్నపేట మండల పరిధిలోని బొక్కలగూడెం గ్రామ పేరును మార్చాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించిన మంత్రి గ్రామ పేరును వెంకట్రావుపల్లె గా మార్చినందుకు మంత్రికి ఎమ్మెల్యే నాగరాజు అసెంబ్లీ సాక్షిగా ధన్యవాదాలు తెలిపారు. గ్రామం పేరును మార్చుతూ ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేయడంతో గ్రామస్థులు ఎమ్మెల్యే నాగరాజు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా ఐనవోలు మండల పరిధిలోని ఒంటిమామిడిపల్లి గ్రామ పంచాయతీ రెవెన్యూ గ్రామంగా మార్చాలని అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే నాగరాజు మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు.

## చింతచెట్టు పై నుండి పడి వ్యక్తి దుర్మరణం

వర్ధన్నపేట,24మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

చింతచెట్టు పై నుండి కాలు జారి కింద పడి ఓ వ్యక్తి దుర్మరణం చెందారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వర్ధన్నపేట పట్టణంలోని ఐదవ వార్డు నీలగిరి స్వామి తండాకు చెందిన నేతావత్ నిమ్మ (35) నేతావత్ విజయ, నేతావత్ కల్పన, నేతావత్ స్వర్ణ, (4గురు) నేతావత్ బుజ్జిలు కలిసి సోమవారం ఉదయం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని ఎండి. కతీజ బేగం ఇంటి వద్దకు వెళ్లి వారి ఇంటి ముందున్న చింత చెట్టుకు గల చింతకాయ తెంపుతామని తెలిపి ఇంటి యజమానికి సగం, తమకు సగం అని మాట్లాడుకొని చింతకాయ దులుపుతున్నారు. ఈ క్రమంలో మృతుడు నిమ్మ చెట్టు ఎక్కి తెంపుతుండగా మధ్యాహ్నం 3:20 గంటలకు చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడగా తలకు తీవ్ర గాయమై అక్కడే మరణించాడని మృతుని భార్య నేతావత్ శారద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



## కనీస సౌకర్యాలు లేని కాలనీలు..

పట్టించుకోని అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి





కామారెడ్డి జిల్లా లోని గాంధారి మండల కేంద్రం నడి మధ్యన మెయిన్ రోడ్ కు అతిదగ్గర లో ఎస్. మార్ట్ ప్రక్కన శ్రీరామ్ నగర్ కాలనీ లో సరైన రోడ్లు, వీధి దీపాలు లేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇవ్వందులు పడుతున్నారు, వీధి దీపాలు లేకపోవడం వల్ల చీకటిగా ఉండడం, దాని వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఉంది, రాత్రి సమయం లో చీకటిగా ఉండడం వలన కాలనీ వాసులు బయటకు పోవాలంటే జంకుతున్నారు .వర్షకాలంలో పరిస్థితి మరీ దారుణంగా మారే అవకాశం ఉంది. కాలనీ వాసులు తమ ఇంటికి వెళ్లేందుకు నానా అవస్థలుపడుతున్నారు.డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వలన రాకపోకలకు ఆటంకం ఏర్పడుతుంది, మురికి నీరు రోడ్ల మీదకు రావటం వల్ల దుర్వ వాసన వస్తుంది, మలేరియా,డెంగ్యు వంటి రోగాలు ప్రవళుతున్నాయి .వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి తమ సమస్య లను పరిష్కారించాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు

## కుల గణన సర్వే డబ్బులు అంగన్వాడీ టీచర్స్‌లకు వెంటనే చెల్లించాలి

మూసాపేట సర్కిల్ కమిషనర్

వంశీ కృష్ణ కీ వినతిపత్రం

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం లోని అంగన్వాడీ టీచర్స్ లకు కులగణన సర్వే డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఇవ్వకపోవడం బాధాకరం అని సీఐటీయూ నాయకులు ఎం. శంకర్ అన్నారు అయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే చేసిన అంగన్వాడీ టీచర్స్ లకు వెంటనే ఇవ్వాలని కోరారు. సర్వే చేసిన ఇతరులకు డబ్బులు చెల్లించి అంగన్వాడీ టీచర్స్ లకు పెండింగ్ లో పెట్టడం బాధాకరం అని అన్నారు. వెంటనే చెల్లించాలి లేని పక్షం లో పోరాటాలు నిర్వహిస్తాం అని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు ధర్మ రావు అంగన్వాడీ టీచర్స్ యూనియన్ నాయకురాలు సంగీత,టీచర్స్ శశికల, వాజిదా, పుష్ప, సావిత్రి, పద్మ, చందాన, జె.కవిత,ఎం. కవిత, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు...



## అంగవైకల్యం గల విద్యార్థులకు ఉచితంగా పరికరాల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



దివ్యాంగ విద్యార్థులకు అలింకో క్యాంపు ధ్వారా వారికి అవసరమైన పరికరాల పంపిణిలో భాగంగా సోమవారం బాన్సువాడ మండల విద్యాధికారి. నాగేశ్వర రావు ఆధ్వర్యంలో బ్లైండ్ విద్యార్థులకి సెల్ ఫోన్, హ్యాండ్ స్టిక్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఐ ఈ ఆర్ పి లు వెంకట పద్మ, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ అనిల్, తోపాటు దివ్యాంగ విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్దిదారులకు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు పాతర్లపాడు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్దిదారులకు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు . లబ్ధిదారులు కాటబత్తి వెంకటేశ్వర్లు 35000, పరికపల్లి భారతమ్మ 27,500,బత్తులవరలక్ష్మి 22,500,ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బి శేషగిరిరావు, మాజీ ఎంపిటిసి ప్రసాదరావు, మాజీ సర్పంచ్ పిచ్చయ్య, చింతకాని మండల యువజనకాంగ్రెస్ అధ్యక్షులు రామకృష్ణ ,గరికపాటి కుటుంబరావు, మద్దినేని నాగేశ్వరరావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఆనందరావు, తుమ్మలపల్లి రాజేష్, కొత్తపల్లి బోస్ ,గుత్తా రామారావు, కె రమేష్ ,బండి మల్లయ్య, వల్లం కొండ వెంకటరావు, పరికపల్లి వెంకట్, చింతల సుధా, బొర్రా లక్ష్మీనారాయణ, మార్కపుడి నాగేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు తనిఖీ..

టెక్నికల్ అసిస్టెంట్ ఆనంద్



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం చిన్నమండవ, సితంపేట్ట గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను టెక్నికల్ అసిస్టెంట్ ఆనంద్ తనిఖీ చేసారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతు వెండలు బాగా వస్తున నేపథ్యంలో పనులు చేసే సమయంలోకూలీలు జాగ్రత్త గా ఉండాలని అన్నారు.ఇంకా జనం ఉపాధి హామీ పనులు వచ్చేలా చూడాలని పిల్డ్ అసిస్టెంట్ చూచించరు. పని ప్రదేశంలో టెంట్ ఏర్పటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పీల్డ్ అసిస్టెంట్ నాగేష్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## నాగిలిగొండలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులనునాగలిగొండ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన గ్రామ కాంగ్రెస్ నాయకులు.చెక్కులను తీసుకున్నవారు ఏపూరి లక్ష్మి 30,000/- రూపాయలు ఎస్ కే సలీం పాషా 30 వేల రూపాయలు అరికోట్ల మౌనిక 27,500 చాట్ల శ్రీను 27,500 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పగడాల రాధాకృష్ణ, కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జీలు పిఏసిఎస్ అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ జములు కృష్ణారెడ్డి, ఈ గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాజశేఖర్, గ్రామ కాంగ్రెస్ కార్యదర్శి గడ్డం రామారావు, కిసాన్ జిల్లా అధ్యక్షులు మద్దినేని లక్ష్మయ్య , యూత్ కాంగ్రెస్ ,పంది మురళీకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏపూరి సత్యం, %ంఎ% సెల్ అధ్యక్షులు బాలశౌరి జయరాజు , హనుమంతరావు, ప్రభాకరావు పాల్గొన్నారు. సీఎంఆర్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఉప ముఖ్యమంత్రి భట్టి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## విలేఖరుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా..

- ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుఎర్ర యాకన్న.

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గంలోని విలేకరుల సమస్యల పరిష్కారం కొరకు తమ వంతు కృషి చేస్తానని కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న అన్నారు.కూకట్పల్లి వివేకానంద నగర్ ప్రాంతంలోని వడ్డేపల్లి కమలమ్మ భవనంలో జరిగిన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలేకరుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ కార్యదర్శి నాగుల అంజిబాబు,జాయింట్ సెక్రెటరీ సుజాత,ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్ష్మి, మీడియా సెల్ ఇంచార్జ్ దుర్గాప్రసాద్, సభ్యులు రవీందర్ రెడ్డి, బెల్లం శంకర్, ప్రభాకర్ రెడ్డి, చంద్రశేఖర్, వినీల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..



## నవరస ఫ్యామిలీ దాబా రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎస్ఐ మధుబాబు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




మండల కేంద్రం లో సినిమాహాల్ సెంటర్ లో బోనకల్ గ్రామానికి చెందిన నందమూరి సత్యనారాయణ గుడిమళ్ళ కళ్యాణ్ లచే సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన నవరస ఫ్యామిలీ దాబా రెస్టారెంట్ ను బోనకల్ ఎస్. ఐ కడగండ్ల మధు బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.వారి వ్యాపారం లాభాసాటిగా నడవాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో చావా వెంకటేశ్వరరావు, రావుట్ల సత్యనారాయణ, సాధినేని హనుమంత రావు, గాలి దుర్గారావు, పోటు వెంకటేశ్వర్లు, బండి వెంకటేశ్వర్లు, పాపారావు,తదితరులు పాల్గొని యాజమాన్యం కు శుభాకాంక్షలు తెలిపారు.

కార్మికుడు రహీంకు రావలసిన గ్రాడ్యుయేట్ ఇప్పించిన

## -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "ప్రెస్ టు ఫ్రాం ప్రైవేట్ లిమిటెడ్" లో ఎండి. రహీం అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల ప్రెస్ టు ఫ్రమ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో మానేయడం జరిగింది... ఎండి రహీం అనే కార్మికుడికి గ్రాడ్యుయేట్ 50,000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపో వడంతో పలుమార్లు కంపెనీ ఓనర్ ఎండి సతీష్ ని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన కార్మికుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ ఓనర్ ఎండి. సతీష్, తో పలుమార్లు చర్చించి కార్మికునికి ఎండి. రహీం కు రావలసిన గ్రాడ్యుయేట్ 50,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది...కార్మికుడు ఎండి రహీం, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్ , జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

TIMES OF VARTHA (25-03-2025)MADDKAA_times of varha main (13-2).qxd 3/25/2025 6:03 AM Page 8



## పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ దాడులు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ అడిషనల్ డీసీపీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సాలురా మండలంలోని ప్రధాన రహదారి ప్రక్కన పంట పొలాలలో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు సోమవారం రాత్రి టాస్క్ ఫోర్స్ సీఐ అంజయ్య,ఎస్ఐ గోవింద్ స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి పేకాట స్థావరం పై దాడులు నిర్వహించారు.8మంది పేకాట రాయుళ్ళను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి 9సెల్ ఫోన్స్ లు, రూ.1,01,250 నగదు స్వాధీనం చేసుకుని బోధన్ రూరల్ ఎస్ హెచ్ ఓ కు అప్పగించినట్లు తెలిపారు.

## పన్నులు సకాలంలో చెల్లించి.. అభివృద్ధికి సహకరించండి

- ఎల్ఆర్ఎస్ పై ప్రభుత్వ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి
- వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుదీర్ కుమార్

వర్ధన్నపేట,24మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:




పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుదీర్ కుమార్ కోరారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో కమిషనర్ ఇమ్మడి సుదీర్ కుమార్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఇంటి పన్ను, వృత్తి వ్యాపార లైసెన్స్ లు, నల్లా బిల్లులు వెంటనే చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో ఇంకా చాలా మంది పన్నులు చెల్లించాలని, ఈ పన్నులు చెల్లించని వారిపై మున్సిపల్ చట్టం 2019 ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారికి 25 శాతం రిబెట్ ఇచ్చే అవకాశం ఈ నెల 31న ముగిస్తుందన్నారు. అలాగే ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2020 సంవత్సరంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాట్ యజమానులు ఈనెల 31 లోగా చెల్లించి ప్రభుత్వం అందించే రాయితీని పొందాలని అన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్లాట్లను క్రమబద్దీకరించుకోవాలని సూచించారు.

## ప్రపంచ టిబి డే దినోత్సవం..
## రాందేవ్ రావు హాస్పిటల్లో టిబి అవగాహన

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



ప్రపంచ టిబి డే దినోత్సవం సందర్భంగా రాందేవ్ రావు హాస్పిటల్లో టిబి అవగాహన ర్యాలీ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. డిఎంహెచ్ఓ ఉమ గౌరీ, ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీదేవి విద్యార్థులతో ర్యాలీ తీస్తూ టీబీ పై అవగాహన కల్పించిన విద్యార్థులు, డాక్టర్లు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణా రావు మాట్లాడుతూ,ప్రజల్లో టీబీ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి,ఎక్కువగా పేద ప్రజల్లో టీబీ లక్షణాలు తెలుసుకోలేకపోతున్నారు -టీబీ నిర్మూలనకు ప్రభుత్వం కూడా సహరించాలి అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ శిరీష బాబు రావు, వెంకటేష్, డిఎంహెచ్ఓ ఉమా గౌరీ, ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీదేవి, పద్మావతి , మమతా, మౌనిక, శ్రావణ్, శోభరాజ్, కమలాకర్, రాందేవ్ ఆసుపత్రి సిఈ ఓ యోబు, హాస్పిటల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నెలాఖరులోగా ఖాతాల్లో రైతు భరోసా

మొదటి పేజీ తరువాయి)..



ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తాపస్‌పల్లి, రాజాపేట, గుండాల గ్రామాల్లోని చెరువుల్లో తుంగను తొలగించాలన్నారు. ఆ కాల్వను పునరుద్ధరించాలని కోరారు. తాండూరు శాసనసభ్యులు మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక మున్సిపాల్టీలో తాగునీటి కొరత లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. మెట్‌పల్లి శాసనసభ్యులు డాక్టర్ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని పాఠశాలలు, ఆస్పత్రులు, మార్కెట్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని కోరారు. ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ బెట్టింగ్ యాప్స్‌లో ఓ మాజీ మంత్రికి సంబంధం ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నదనీ, సమగ్ర విచారణ జరిపి ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని తండాలను గ్రామపంచాయతీలుగా మార్చాలి

అసెంబ్లీలో చర్చించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట,24మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:



వర్ధన్నపేట మున్సిపాలిటీలో విలీనం అయిన 13 తండాలను గ్రామపంచాయతీగా మార్చాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జరిగిన అసెంబ్లీలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మున్సిపాలిటీలో విలీనం అయిన 13 తండాలలోని గిరిజన ప్రజలు నిత్యం తన కార్యాలయం చుట్టూ తిరుగుతూ వినతిపత్రం అందిస్తున్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తండాలను మున్సిపాలిటీగా చేసిందని, తండావాసులు తను గెలిచిన నాటి నుంచి మాకు గ్రామపంచాయతీగా చేయాలని వినతి పత్రాలు అందజేయగా పలుమార్లు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి, వరంగల్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. దీనిపైన మంత్రి స్పందించి త్వరలోనే వారిని మున్సిపాలిటీ నుంచి గ్రామపంచాయతీగా మార్చి వారి సమస్యను పరిష్కరించాలని అసెంబ్లీ సాక్షిగా మంత్రిని కోరారు

## రేవంత్ రెడ్డి ఫ్లయిట్ మోడ్ ముఖ్యమంత్రి..

మొదటి పేజీ తరువాయి)..

మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ , బాన్సువాడ వైస్ చైర్మన్ జుబైర్ తో కలిసి ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. మైనారిటీలకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ నిర్ణయం తీసుకున్నా కొట్లాడటానికి బీఆర్ఎస్ పార్టీ ముందుంటుందని తేల్చిచెప్పారు. మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతో మాత్రమే సాధ్యమని స్పష్టం చేశారు.

## అంగన్‌వాడీలకు వేతనాలు పెంచుతాం

మొదటి పేజీ తరువాయి)..

ప్రశ్నించారు. రూ.2 వేల పింఛన్‌ను రూ.4 వేలకు పెంచే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని అర్థమవుతున్నదన్నారు. మల్టీపర్పస్ ఉద్యోగులకు జీతాలు సరిగా ఇవ్వడం లేదన్నారు. పంచాయతీల్లో డ్రెయినేజీల క్లీన్‌కు కూడా డబ్బులు లేవని సభ దృష్టికి తీసుకొచ్చారు. మైనార్టీ రిజర్వేషన్లను బీసీల నుంచి ఎత్తేస్తే 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు ఢిల్లీలో సహకరిస్తామని మరోమారు స్పష్టం చేశారు. పద్దులపై సుదీర్ఘ చర్చ అనంతరం అర్ధరాత్రి 12:30 గంటలకు శాసనసభ నడిచింది. మంగళవారం ఉదయం 10:00 గంటలకు వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రకటించారు.

## అంగరంగ వైభవంగా శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం..

ప్రత్యేక పూజలు చేసిన ఏంపి ఈటెల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు రావు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు రావు మూసాపేట్ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం నందు యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఎక్కల్ దేవ్ కుమార్ యాదవ్, వైస్ చైర్మన్ ఆర్కె ఎల్లేష్ యాదవ్, ఆహ్వానం మేరకు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని, శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దివ్య దివ్యదర్శనమును చేసుకుని స్వామి వారి కృప కటాక్షాలకు పాత్రులైనారు, అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జి మాధవరం కాంతారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, డివిజన్ అధ్యక్షుడు ఎర్ర స్వామి,నియోజవర్గ బిజెపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## మండలంలో ప్రజావాణి కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఎలాంటి ఫిర్యాదులు అందలేదని తహసీల్దార్ శివప్రసాద్ తెలిపారు. పరిష్కారం కాని సమస్యలను ప్రజావాణి కార్యక్రమం లో ప్రజలు పరిష్కరించుకోవాలి అని ఆయన అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రతి ఒక్క మండల అధికారులు హాజరుకావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివ ప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి , ఐకెపి సీసీ శ్రీనివాస్, ఏఎన్ఎం, ఎక్సైజ్, అగ్రికల్చర్,వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో రైతు మృతి

రైతు మృత దేహాన్ని సబ్ స్టేషన్ లో ఉంచి రైతులందరు కలిసి ధర్నా

టైమ్స్ అఫ్ వార్త - గాంధారి





విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరలోకి వెళ్ళితే కామారెడ్డి జిల్లా గాంధారి మండలం రాంపూర్ గడ్డ వద్ద శ్రీను (35)అనే రైతు విద్యుత్ షాక్ తో మరణించినట్లు స్థానికులు తెలిపారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం విద్యుత్ సబ్ స్టేషన్ నుండి ఎల్ సి తీసుకోగ అదే టైం లో వేరొకరు ఎల్ సి అడగడం తో లైన్ బంద్ చేయడం జరిగింది. ఒకరి పని పూర్తి కావడంతో ఎల్ సి రిటర్న్ చేయడంతో కరెంటు సరఫరా కావడం వల్ల మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.అయితే విద్యుత్ అధికారులు వచ్చి ఏదో ఒకటి నష్ట పరిహారం చెల్లించే వరకు శవాన్ని పంచనామా చేసేందుకు నిరకరించడం జరిగింది.ప్రస్తుతం రైతులందరు కలిసి పోతంగల్ సబ్ స్టేటన్ వద్ద రైతు మృతదేహన్ని ఉంచడం జరిగిందన్ని స్థానికులు తెలిపారు.ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సింది.

## టైటాన్ వాచ్ కంపెనీ న్యూ కలెక్షన్ జైలాస్ వాచ్ స్‌ను ఆవిష్కరించిన ఇంచార్జి బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36, టైటాన్ వాచ్ షో రూమ్ లో కంపెనీ న్యూ కలెక్షన్ జైలాస్ వాచ్ స్ ను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సతీసమేతంగా వచ్చి ఆవిష్కరించారు. వినియోగదారుల అభిరుచి మేరకు మంచి నాణ్యత క్వాలిటీతో జైలాస్ వాచ్ ను తయారు చేసినట్టు నిర్వాహకులు పేర్కొన్నారు...




## బాధిత కుటుంబానికి అండగా ఉంటా

కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బాధిత కుటుంబానికి అండగా ఉంటానని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ హామీ ఇచ్చారు. బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన సొసైటీ మాజీ చైర్మన్ తిప్పని ప్రశాంత్ తండ్రి తిప్పనిఅశోక్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన వారిఇంటికి వెళ్లి బాధ్యత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏఎంసి మాజీ చైర్మన్ పట్టోరి హనుమంత్ రెడ్డి, ఎక్స్ ఎంపిటిసి సభ్యుడు కోడూరు సాయ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ వడ్ల బ్రహ్మచారి, వడ్ల శ్రీనివాస్, దాచుపల్లి అశోక్, ప్రశాంత్ రెడ్డి, ఎండి ఇస్మాయిల్, బండి శ్రావణ్ గౌడ్, పబ్బ బాలాజీ, పి సురేష్ రెడ్డి, దొంగ రవి, మందలింగం, బర్గరి స్వామి, గోల్కొండ రాములు తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 28న కెనడాలో మధ్యంతర ఎన్నికలు

కెనడా ప్రధాన మంత్రిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మార్క్ కార్నీ మధ్యంతర ఎన్నికలకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ లోని 333 స్థానాలకు ఏప్రిల్ 28న ఎన్నికలు నిర్వహించనున్నట్టు ప్రకటించారు. ఆ వెంటనే ఆదివారం 60 ఏళ్ల కార్నీ తోపాటు 45 ఏళ్ల ప్రతిపక్ష కన్సర్వేటివ్ నేత పియరీ పోలీవర్ ఎన్నికల



ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రచారం దాదాపు 37 రోజుల పాటు కొనసాగనుంది. జనవరిలో జస్టిన్ ట్రూడో ప్రధాని ఎ ద వి క రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999